






నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 4-5-2025 పేజీలు: 16




# తిలా పాపం.. తలా పిడికెడు..?

**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

సింహాచలం చందనోత్సవ ఘటనకు కారణాలు అన్వేషిస్తే తిలా పాపం.. తలా పిడికెడు అన్నట్టుగా ఉంది. ఎనిమిది మంది అమాయక భక్తుల ప్రాణాలు బలికొని.. అనేక మందిని క్షతగాత్రులను చేసిన ఈ ఘటనకు కారణం ఎవరు అని అన్వేషిస్తే.. దేవస్థాన రాష్ట్ర కమిషనర్ రామచంద్రమోహన్ మొదలుకుని కాంట్రాక్టర్ వరకు అనేక మంది ఈ పాపంలో పాలు పంచుకున్నట్టు తెలుస్తుంది. దేవాదాయ శాఖ, పర్యాటక శాఖ అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ అత్యుత్సాహం ఇందుకు కారణంగా కనిపిస్తుంది. అయితే ఎవరికి వారు తప్పించుకోవడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. అసలు ఎటువంటి నిర్మాణ అంచనాలు లేకుండా, వర్కు పర్మిషన్ లేకుండా, కాంటాక్టర్‌కు అధికారులకు మధ్య ఆగ్రిమెంట్ చేసుకోకుండా.., ఈ గోడను నిర్మించే హక్కు ఎవరికీ లేదు. కానీ నిర్మాణం జరిగింది.. నిండు ప్రాణాల బలికి కారణ భూతమైంది.. ఇందుకు కారణమైన ప్రతి ఒక్కరూ శిక్షర్హులంటూ యావత్ ప్రజలు ముక్తకంఠంతో ఘోషిస్తున్న వేళ త్రిసభ్య కమిటీ నివేదిక ఏమి ఇస్తుందన్న దానిపై ప్రధాన చర్య జరుగుతుంది.

వాస్తవానికి ఒక నిర్మాణం జరగాలంటే ముందుగా ఇంజనీరింగ్ అధికారులు అక్కడ బౌగోళిక అంశాలను పరిశీలించి నిర్మాణ వ్యయ అంచనా వేయాలి. అందుకు మట్టి పరీక్ష చేసి అక్కడ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కట్టడం ఏ విధంగా ఉండాలన్న దానిపై అంచనాలు వేసి ఉన్నతాధికారులకు పంపించాలి. ఉన్నతాధికారులు, కమిషనర్ దానిని అమోదించిన తరువాత టెండర్‌కు పిలిచి కాంట్రాక్ట్‌కు అప్పగించాలి. ఇందుకు సంభందించి కాంట్రాక్టర్‌కు డిపార్ట్‌మెంట్‌కు మధ్య ఒప్పందం పత్రం రాసుకోవాలి. ప్రస్తుతం గోడ నిర్మించిన ప్రదేశంలో కొండపై నుంచి వర్షం నీరు ఈ గోడకు అనుకుని వెళ్ళనున్న నేపథ్యంలో గోడకు అనుకుని మట్టి కోతకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. మట్టి కోతకు గురైననూ.. తట్టుకునేలా ఎంతలోతుగా, ఎంతదృఢంగా పునాధి ఏర్పాటు చేయాలి అనే అంశాన్ని నిర్మాణ అంచనాలో ఇంజనీరింగ్ అధికారులు నిర్ధారించాలి. అందుకు అనుగుణంగా కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టాలి. నిర్మాణం చేపట్టినప్పుడు సంభందింత ఇంజనీరింగ్ అధికారులు వచ్చి నిర్మాణానికి వాడుతున్న ఇసుక, సిమ్మెంట్, ఇటుక, చివరికి నీరు పరీక్షించాలి. అవి సక్రమంగా లేకుంటే వర్కుని వెంటనే నిలిపివేయించి సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేయాలి. కానీ ఇందులో ఏ ఒక్కటి జరగలేదు. అయినా గోడ నిర్మాణం పూర్తయింది.

### అధికారుల దొంగ ఆలోచన ఇదీ..

అసలు అంచనా వ్యయం లేదు.. వర్క్ అర్డర్ కాంట్రాక్టర్‌కు ఇవ్వలేదు.. అధికారులకు, కాంట్రాక్టర్ మధ్య అగ్రిమెంట్ కుదరలేదు. ఇవేమీ లేకుండా ఎంబుక్ ఏ విధంగా రికార్డు చేస్తారు.. బిల్లు కాంట్రాక్టర్‌కు ఏవిధంగా ఇస్తారనే అనుమానాలు ప్రతి ఒక్కరికీ సహాజంగా ఈ అంశంలో కలుగుతాయి. అయితే టంకు, టమారా విద్యలు తెలిసిన అధికారులు ప్లానింగ్ ఈ విధంగా ఉంది. ఈ అంశాన్ని లోతుగా పరిశీలిస్తే ఇక్కడ అటు అధికారులకు, ఇటు కాంట్రాక్టర్‌కు మధ్య (తరువాయి 2వ పేజీలో)

# మహిళను కాల్చి చంపిన కేసులో వీడిన మిస్టరీ



**విశాఖపట్నం, మే 3, మేజర్ న్యూస్:** భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని మహిళను కాల్చి చంపిన కేసులో పోలీసులు మిస్టరీని చేధించారు. ఆమెతో సన్నిహితంగా ఉంటున్న వ్యక్తే ఈ దారుణానికి ఒడిగట్టారని తేల్చారు. దాకమర్రి శివారు ఫార్చ్యూన్ హిల్స్ వుడా లేవుట్ లో సగం కాలిన వివాహిత మృతి చెంది ఉన్నట్లు సంచారం అందడంతో నార్త్ ఏసీపీ అప్పలరాజు, సీఐ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆరు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. మృతురాలి ఆచూకీ కోసం మీడియాలో ఆమె ఆనవాళ్లను సమాచారమిచ్చారు. దీంతో నిందితుడ్ని గుర్తించగలిగారు. 38 ఏళ్ల వయసున్న మహిళ తన ఇద్దరు కుమారులతో నివాసముంటున్నట్టు, ఈ నెల 1న సుమారు రాత్రి 9గంటల సమయంలో ఓ ఫంక్షన్ కి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి మరి తిరిగి రానట్టు పోలీసులు గుర్తించారు. అందుబాటులో ఉన్న సాంకేతికతే నిందితుడ్ని పట్టించిందని పోలీసులు శనివారం మీడియాతో పేర్కొన్నారు. ఒడిశాలోని రాయగడ జిల్లా కాంపో మల్లిగాంకు చెందిన శరాతి క్రాంతి కుమార్ (35) తన భార్యా పిల్లలతో తగరపువలసలో ఉంటున్నాడు. ఆయనకు రెండో భార్య ఉన్నట్టు, మృతురాలి పక్క ఇంట్లోకి క్రాంతి నాలుగేళ్ల క్రితం రెండో భార్యతో అద్దెకు దిగాడని తేల్చారు. అయితే క్రాంతి ఆ మృతురాలితోనే పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలో క్రాంతి (తరువాయి 2వ పేజీలో)

# పూరిలో పట్టుబడ్డ జంట హత్యల నిందితుడు

7వ పేజీలో







విశాఖలో వేర్వేరు ప్రాంతాల్లో విద్యుద్ఘాతంతో మృతిచెందిన వారు

- **భద్రతా నియమాలు పాటించాల్సిందే**
- **ఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యాంబాబు సూచన**

**విశాఖపట్నం, మే 3, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజుల్లో విద్యుత్ షాక్ తగిలి ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఈ మరణాలన్నీ విద్యుత్ శాఖ నిర్వాకమేనని నగర ప్రజలు భావిస్తున్న వేళ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విశాఖ సర్కిల్ సూపరింటెండెంగ్ ఇంజనీర్ జి. శ్యాంబాబు విద్యుత్ భద్రతా నియమాలు పాటించకపోవడమే కారణంగా పేర్కొన్నారు. మరి ముఖ్యంగా వర్షా కాలంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేబుల్ తీగకు పాలిథిన్ కవర్ కట్టి పాల ప్యాకెట్టు కింది నుంచి పై అంతస్తులోకి లాగుతూ విద్యుత్ షాక్‌తో మురళీనగర్ ప్రాంతంలో శుక్రవారం ఓ విద్యుత్ మరణం సంభవించింది. అదే రోజు గోపాలపట్నం ఏపీఎస్ఈబీ కాలనీలో ఫ్లెక్సీ అమర్చే యత్నంలో భాగంగా విద్యుత్ షాక్‌తో మరో వ్యక్తి మృతి చెందారు. అంతకు ముందు రోజు కొమ్మాదిలో జీవీఎంసీ ల్కైటింగ్ కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ కేబుల్‌ను తాకి మరో వ్యక్తి మృతి చెందారు. ఇలా రెండు రోజుల్లోనే ముగ్గురు వ్యక్తులు మృతి చెందడంతో ఈపీడీసీఎల్ అప్రమత్తమైంది. ఇలాంటి ప్రమాదాల నుంచి ప్రజలను అప్రమత్తం చేసే బాధ్యతను తీసుకుంది. వచ్చేది వర్షాకాలం కావడంతో మరిన్ని ప్రమాదాలు జరుగకుండా అందుకు చేపట్టాల్సిన ప్రయత్నాలను (తరువాయి 2వ పేజీలో)

# వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచుతాం

## రూ. 5200 విలువైన పరీక్షలు రూ. 999కే చేస్తాం

## అపోలో ఫిజీషియన్ డాక్టర్ లక్ష్మీనారాయణ




విశాఖపట్నం, మే 3, మేజర్‌న్యూస్ : విశాఖ నగర ప్రజల్లో వైద్యంపై మరింత అవగాహన కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అందులో భాగంగానే రూ. 5200 విలువ గల పలు వైద్య పరీక్షలను కేవలం రూ. 999కే చేస్తున్నామని అపోలో ఆస్పత్రి ఫిజీషియన్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. రాంనగర్ అపోలో ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యాధులొస్తే ఇబ్బంది పడేకన్నా ముందుగానే వాటిని గుర్తించి అందుకు దూరంగా ఉండడం ఉత్తమమన్నారు. అందుకే వ్యాధులు రాకుండా ముందస్తుగానే వైద్య పరీక్షలు చేసుకుని జాగ్రత్త పడాల్సిందిగా సూచించారు. ఆ కారణంతోనే తమ ఆస్పత్రిలో అన్ని ప్రధాన వైద్య పరీక్షలను రూ. 999కే ఈ నెల 15వ తేదీ వరకూ చేస్తున్నామని ఈ అవకాశాన్ని అంతా వినియోగించుకుని వైద్యంపై అవగాహన పెంచుకోవాల్సిందిగా సూచించారు. డాక్టర్ వినీషా మాట్లాడుతూ ఈ ప్యాకేజ్‌లో కంప్లీట్ బ్లడ్ కౌంట్, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, థైరాయిడ్ కి సంబంధించిన పరీక్షలు, టి ఎస్ హెచ్ కిడ్నీకి సంబంధించిన పరీక్షలు, గుండెకు సంబంధించిన ఈసీజీ, కొలెస్ట్రాల్ టెస్టులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అలాగే వైద్య పరీక్షలన్నీ పూర్తయిన తర్వాత జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్ కూడా ఉచితంగానే ఉందన్నారు. రాంనగర్ అపోలో హాస్పిటల్స్ అడ్మినిస్ట్రేటర్ సందీప్ మాట్లాడుతూ ఈ ప్యాకేజీ చేయించుకున్న వారికి అదనపు పరీక్షలు అవసరమైతే వాటిపై 20 శాతం రాయితీ కూడా ఇస్తానన్నారు. గ్యాస్ట్రిక్, గుండె నొప్పి ఏదో తెలీక చాలా మంది ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారు వెంటనే తమ ఆస్పత్రికి వస్తే అలాంటి వారికి ఉచితంగా ఈసీజీ పరీక్ష చేసి సమస్య ఏంటో గుర్తించడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రోఫిజియోలజిస్టు డాక్టర్ రవి కాంత్ మాట్లాడుతూ ఇప్పటికే చాలా మంది పేస్‌మేకర్, సీఆర్‌టీ వంటి పరికరాలను హృద్రోగ సమస్యల కోసం వేయించుకుంటారని అయితే అలాంటి పరికరాలను నిర్వహించుకోవాలని తెలీక చాలా మంది రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాంటి వారికి కూడా తాము సేవలు అందిస్తామని వెల్లడిరచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోషి, పీఆర్వో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి శాఖ గ్రంథాలయంలో వేసవి విద్యా తరగతులు



**బాడంగి, మే 3, మేజర్ న్యూస్:** స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం వివిధ విద్యా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పింద్రంగివలస ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వై రవిబాబు, మరియు ఉపాధ్యాయులు టీ లక్ష్మీ పార్వతి ప్రత్యేకంగా స్ట్రెంగ్తన్ ఇంగ్లిష్ మరియు మాథ్స్ ట్రిక్స్ బోధన కార్యక్రమాలు విద్యార్థుల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు అలాగే, పాఠశాలల్లో టీమ్‌తో పాటుగా కథల చదివింపు కార్యక్రమం కూడా చేపట్టబడింది. ఈ కార్యక్రమాల్లో మొత్తం 54 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆంగ్ల భాషా నైపుణ్యాలను, మరియు గణితపట్ల ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు గ్రంథాలయ అధికారి దుర్గాప్రసాద్ తెలిపారు వీటిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

(మొదటి పేజీ తరువాయి)

# తిలా పాపం.. తలా పిడికెడు..?

అవినీతి అవగాహన ఒప్పందం లోపాయకారంగా కుదిరినట్టు తెలుస్తుంది. అది ఏమిటంటే ముందు గోడ నిర్మించు, అందుకు అయ్యే ఖర్చుకంటే అంతకు మించి బిల్లు మీకు ఇస్తాం.. అందులో మా వాటా మాది, మీ వాటా మీది అన్నట్టుగా సాగినట్టు ఉంది ఈ వ్యవహారం.

అధికారులు ఊహించినట్టుగా ఇటువంటి దుర్ఘటన జరగకుండా చందనోత్సవం సాఫీగా జరిగిపోతే అసలు కథ మొదలుపెట్టేవారు. ఉత్సవాలకు కొన్ని నెలలు ముందుగా ఒక తేదీని వేసి గోడ నిర్మాణానికి ఎస్టిమేషన్స్ వేసినట్టు అధికారులు చూపించేవారు.. బారీగా భూమిలోపలకు బేస్మెంట్ వేయాల్సిన అవసరాన్ని చూపించి సదరు నిర్మాణ అంచనా విలువ పెంచేవారు.. అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కూడా ఈ పాపంలో భాగస్వాములు అయ్యేవారు.. కమిషనర్ కూడా గడిచిన ఒక తేదీని వేసి గోడ నిర్మాణానికి ఉత్సవానికి ముందుగానే గ్రీన్ సిగ్నల్ ఇచినట్టుగా రికార్డులో సంతకం చేసేవారు. . ఇక కాంట్రాక్టర్ అప్పటికే పాత తేదీతో సిద్ధం చేసుకుని ఉంచుకున్న బాండ్ పేపర్ పై పాతతేదీతో అగ్రిమెంట్ జరిగినట్టుగా పత్రాలు సృష్టించేవారు. చివరికిగా ఎంబుక్ ( మెజర్మేట్ బుక్)లో విలువ అంచనాలకు తగిన విధంగా దృఢంగా నిర్మించినట్టు చూపించి పెద్ద మొత్తంలో కాంట్రాక్టర్‌కు లబ్ధి చూపించి అధికారుల వాటా అధికారులు తీసుకునేవారు..

### ఈ వ్యవహారంలో వీరంతా భాద్యులే..

ఈ అవినీతి వ్యహారంలో రెండు ప్రభుత్వ శాఖ అధికారులు, ఉన్నతాధికారుల పాత్ర కనిపిస్తుంది. ఎటువంటి అనుమతి లేని ఈ గోడ నిర్మాణం అసలు ఏ పథకం ద్వారా చేశారని అంటే శ్రీ వరహా నృసింహాస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 54 కోట్ల నిధుల నుంచి కట్టామని చెపుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంభందించిన పనులను రాష్ట్ర పర్యాటక శాఖ చేయించాల్సి ఉంది. నిర్మాణం దేవాదాయ శాఖ పరిధిలో కాబట్టి నిర్మాణంపై పర్యవేక్షణ భాధ్యత సింహాచలం శ్రీ వరహా నృసింహస్వామి దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులపై ఉంది. అంతవరకు బాగానే ఉంది. అయితే ఈ గోడ నిర్మాణానికి ముందుగా నిర్మాణ అంచనా వేయాల్సిన బాధ్యత దేవస్థానంలోని ఇంజనీరింగ్ విభాగం ఎఇ పై ఉంది. వేసిన తరువాత అదే విభాగంలోని డీఇఇ, ఇఇలు పరిశీలించి ఈవో దృష్టికి తీసుకువెళతారు. అనంతరం ఈ నిర్మాణానికి రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతులు తీసుకోవాలి. ప్రస్తుత రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ గతంలో సింహాచలం దేవస్థానం ఈవోగా పనిచేశారు. ప్రస్తుతం సింహాచలం దేవస్థానం ఉత్సవ పనులను ఆయనే దగ్గరుండి గత కొద్ది రోజులుగా చూసుకుంటున్నారు. అంటే గోడ నిర్మాణం ఆయన అనుమతులు లేకుండా గోడ నిర్మిస్తుంటే చూస్తూ ఆయన మౌనం వహించారనేదానిపై పలు అనుమానాలకు తావిస్తున్నాయి.. దేవస్థాన ఇన్‌చార్జి ఈవో తోపాటు ఇంజనీరింగ్ అధికారులు చెప్పినదానికి తల ఊపి ముందు గోడ నిర్మించండి తరువాత పాతతేదీతో అనుమతులు ఇస్తానని రామచంద్ర మోహన్ హామీ ఇచ్చి ఉంటారని స్పష్టంగా తెలుస్తుంది. అందుకే చందనోత్సవాల ఏర్పాట్లలో భాగంగా గోడ నిర్మాణ విషయాన్ని జిల్లా కలెక్టర్ కూడా తెలియకుండా సీక్రెట్‌గా ఉంచారు. అంటే ఈ వ్యవహారంలో దేవస్థాన ఇంజనీరింగ్ ఎఇ, డీఇఇ, ఇఇలతోపాటు దేవస్థాన అధికారుల పాత్ర కనిపిస్తుంది.. ఈ గోడ నిర్మించాలంటే పర్యాటక శాఖ అనుమతులతో కాంట్రాక్టర్ నిర్మించాలి. అంటే కాంట్రాక్టర్‌కు పర్యాటక శాఖ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో లోపాయకార ఒప్పందం కుదిరినట్టుగా తెలుస్తుంది. ఈ వ్యహారంలో ఇరు శాఖల అధికారులు కాంట్రాక్టర్‌తో కుమ్మకై కథ నడిపించినట్టు స్పష్టంగా అర్ధమవుతుంది. ఈ వ్యహారంలో ప్రధాన భూమిక దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీయర్ శ్రీనివాసరాజు, ఏపీటీడీపీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రమణ పోషించగా, మిగిలిన అధికారులు, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ఇందుకు సహకరించినట్టు తెలుస్తుంది. ఇక కాంట్రాక్టర్ లక్షణరావు విషయానికి వస్తే అగ్రిమెంట్ లేకుండా నిర్మాణం చేయకూడదని తనకు అమాత్రం తెలియని కాదు. అయినప్పటికి నిర్మించాడు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతులు లేకుండా, అగ్రిమెంట్ చేయకుండా నిర్మిస్తే తనకు బిల్లు ఒక్కపైసా కూడా రాదన్న విషయం కాంట్రాక్టర్‌కు ముందే తెలుసు. డబ్బులు రానప్పుడు కాంట్రాక్టర్ ముందుకు వచ్చి వర్కు చేస్తాడు.;? అంటే ముందుగా అధికారులు, ఉన్నతాధికారులు కాంట్రాక్టర్‌కు స్పష్టమైన హామీ ఇవ్వడంతోనే నిర్మాణం చేసినట్టు తెలుస్తుంది. కానీ ఎవరికి వారు తప్పించుకోవడానికి వారి తప్పులు కప్పిపుచ్చుకునే ప్రయత్నం విచారణకు వచ్చిన తిసభ్య కమిటీ వద్ద చేసినట్టు తెలుస్తుంది. అన్ని కోణాలు పరిశీలించిన త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఏమిటి ఇస్తుందో వేచిచూడాల్సిందే...

# విద్యుత్‌తో నిర్లక్ష్యం వద్దు

ముమ్మరం చేస్తోంది. అందులో భాగంగానే ప్రజలను విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేస్తున్నారు. విద్యుత్ భద్రతా నియమాలకనుగుణంగా పారిశ్రామిక, వాణిజ్య విద్యుత్ వినియోగదారులు, మరమ్మతులు చేసే వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. గృహ వినియోగానికి సంబంధించి ఎర్త్ వ్యవస్థను పటిష్టంగా నిర్వహించుకోవాలని, పోలాల్లో విద్యుత్ వినియోగానికి సంబంధించి ఎక్కడా అతుకులు లేని విద్యుత్ తీగలను వినియోగించాలని స్పష్టం చేస్తున్నారు. వాటర్ హీటర్లు, ఐరన్ బాక్స్, విద్యుత్ స్టవ్, కుక్కర్ వంటి వాటిని వినియోగిస్తున్న వారు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆ పరికరాలన్నీ స్టాండర్డ్ కంపెనీలకు చెందిన వాటినే వినియోగించాలని సూచిస్తున్నారు. విద్యుత్ తీగల కింద ఎలాంటి అలంకరణ చేసేటప్పుడు కూడా జీఐ తీగలను వినియోగించరాదని అంటున్నారు. విద్యుత్ సరఫరా లేదనుకుని ఆయా ప్రాంతాల్లో ఆదమరచి ఏ పనులూ చేయొద్దని హెచ్చరిస్తున్నారు.

# మహిళను కాల్చి చంపిన కేసులో వీడిన మిస్టరీ

రెండో భార్యకి, మృతురాలికి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఆ కారణంతోనే క్రాంతి తన రెండో భార్యను అదే కాలనీలోని మరో ఇంట్లోకి మార్చేశాడు. అయినప్పటికీ మృతురాలతో మాత్రం స్నేహాన్ని కొనసాగించేవాడు. ఈ క్రమంలో తొలి, రెండో భార్యతో కూడా క్రాంతి గొడవ పెంచుకున్నాడు. దీంతో మృతురాలిని ఎలాగైనా వదిలించుకోవాలని క్రాంతి భావించాడు. తను ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఇంట్లో ఉన్న స్టేషనరీ నైఫ్ ను జేబులో పెట్టుకుని ఈ నెల 1న రాత్రి 8గంటల సమయంలో మృతురాలికి ఫోన్ చేసి తనతో బయటకు రావాలని పిలిచాడు. మృతురాలిని బైక్ పై ఎక్కించుకుని తెన్నేటి పార్క్ బీచ్ రోడ్డు ప్రాంతాలకు తీసుకుని వెళ్ళాడు. ఐస్ క్రీమ్ కూడా తిన్నారు. ఆ తర్వాత బైక్ లో పెట్రోల్ అయిపోయిందని చెప్పి, బంకుకు వెళ్లి వాహనంలో పెట్రోల్ కొట్టించుకుని, మరి కొంత పెట్రోల్ ను ఖాళీ బాటిల్ లో నింపించాడు. ఈ విషయాన్ని మృతురాలు ప్రశ్నించగా ఇంటి వద్ద పెట్రోల్ చోరీ చేస్తున్నారని, ఉదయం డ్యూటీకి వెళ్ళినప్పుడు అవసరం అని మృతురాలికి అనుమానం రాకుండా నమ్మించినాడు. ఆ తర్వాత తిమ్మాపురం రామాద్రి వద్దకు వెళ్లి తీరంలో నూడుల్స్ తిని, దాకమర్రి రఘు కాలేజ్ రోడ్డులో టీటైం వద్ద కాఫీ తాగి మృతురాలితో సరదాగా గడుపుతున్నట్లు నటించాడు. రాత్రి 1గంట సమయంలో శారీరకంగా కలుద్దామని చెప్పి అక్కడి వుడా లే అవుట్ వద్దకు తీసుకు వెళ్ళాడు. అప్పుడు తన వెంట తెచ్చుకున్న స్టేషనరీ నైఫ్ తో మృతురాలి గొంతు కోసేసి చంపేశాడు. ఆమె ఒంటిపై ఉన్న పుస్తెల తాడు, చెవిదిద్దులు, రెండు సెల్ ఫోన్లు, హ్యాండ్ పర్స్ తీసుకున్నాడు. సాక్ష్యాల్లేకుండా చేయాలని భావించి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను మృతదేహంపై పోసి గుర్తు పట్టకుండా కాల్చేసి అక్కడి నుంచి పరారైపోయాడు. జరిగిందంతా పోలీసుల ఎదుట క్రాంతి అంగీకరించడంతో ఆయన్ను భీమిలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ కేసులో ఎలాంటి ఆధారాలు దొరక్కపోయినా గంటల వ్యవధిలోనే కేసును చేదించి, నిందితుడ్ని గుర్తించిన నార్త్ ఏసీపీ, భీమిలి, ఆనందపురం సీఐలు, ఎస్ఐలు, సిబ్బందిని విశాఖ పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బగ్చీ అభినందించారు.

# పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**బొబ్బిలి,మే 3: మేజర్ న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు ఎస్ వి రమణమూర్తి పిలుపునిచ్చారు. బొబ్బిలి గ్రీన్ బెల్ట్ సొసైటీ,జెవివి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బొబ్బిలి లో శనివారం ఉదయం అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గాంధీ విగ్రహం వరకు పర్యావరణం పరిరక్షణ కాపాడే భాద్యత అందరిపై ఉందని గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు రమణమూర్తి,విజయ గౌరి, కృష్ణ దాసు, శ్రీనివాస్, మల్లేశ్వరరావు, బ్రహ్మాజీ రమేష్ లు పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.గాలి,నీటి, శబ్ద, పర్యావరణ కాలుష్యము నివారణకు మొక్కలు నాటాలని, వాహనాల వినియోగం తగ్గించటం ఎంతైనా అవసరం అని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.విద్యార్థులంతా సైకిళ్ళ తో ర్యాలీ నిర్వహిస్తూ బైక్ వద్దు... సైకిల్ ముద్దు అని నినాదాలు చేశారు.






## శ్రీరామ రక్షా రథయాత్ర ముగింపు



అచ్యుతాపురం మే 3 మేజర్ న్యూస్ ..యలమంచిలి మండలం:మండలంలో శనివారం తో శ్రీరామరక్ష రథయాత్ర ముగిసింది. చివరి రోజు ముగింపు ఎలమంచిలి పట్టణంలో ధర్మవరం, కాకి వాని వీధి, ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెయిన్ రోడ్డు మార్గంలో ఆంజనేయ స్వామి గుడి వరకు వెళ్లి జలాలవీధి లోంచి ఉలకపేట సాయిబాబా గుడి, తులసీ నగర్ రామాలయం, గర్ల్స్ హై స్కూల్ రోడ్డు మార్గంలో మెయిన్ రోడ్డులో ఎస్సీ కాలనీ రామాలయం , దిమిలి రోడ్డు జంక్షన్ నుంచి యాతపేట రామాలయం, శతకం పట్టు, పెదరాం స్వామి దేవాలయం వద్ద దర్శనానంతరం, కొత్తపాలెం గ్రామం లో హారతి, పవళింపు సేవ తో రథయాత్ర ముగిసింది విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీరామరక్షా రథయాత్ర ఎలమంచిలి పురపాలక సంఘం చైర్ పర్సన్ పీలా రమకుమారి పర్యవేక్షణలో మునగపాక మండలంలో ప్రారంభమై అచ్యుతాపురం, రాంబిల్లి మరియు యలమంచిలి నాలుగు మండలాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా దిగ్విజయం గా ఇరవై రోజులపాటు జరిగింది. గ్రామాలలో ప్రజలు శ్రీరామరక్షా రథానికి కోలాటాలు తప్పుడు గుళ్ళతో స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. చిన్న పెద్ద తేడా లేకుండా బాల రాముని దర్శించుకున్నారు.వేద పండితులు శ్రీమన్నారాయణకి హారతి ఇచ్చే విధానంతో ప్రజలందరూ శ్రీరామభక్తి లో మునిగిపోయారు. వర్మ గారు, రవి వర్మ గారు,శివాజీ రాజా బహదూర్, ఆడారి గంగాధర్, కొల్లి అప్పారావు,రాజాన సత్యన్నారాయణ,పప్పు ఈశ్వరరావు, పడాల గుర్నాథరావు, మూర్తి శ్రీను. కౌన్సిలర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు, పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు

## డాక్టర్ ఉన్నాడు సేవలు లేవు!

**పీహెచ్ సి పని సమయం పై ప్రజల గగ్గోలు**




అచ్యుతాపురం మే 3 మేజర్ న్యూస్..:ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్ సి ఇప్పుడు వాడకానికి పనికిరాకుండా మారింది. ఊర్లో డాక్టర్ ఉన్నప్పటికీ, ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.ప్రస్తుతం ఈ పి హెచ్ సి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకే పనిచేస్తోంది. దీంతో పని మీద ఉన్నవారు లేదా సాయంత్రం తర్వాత అత్యవసర పరిస్థితుల్లో చికిత్స కోసం వచ్చే వారు సేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారు.డాక్టర్ ఉన్నాడు. సిహెచ్ సి ఉంది. కానీ మాకేం లాభం? రాత్రి పిల్లలకు జ్వరం వచ్చినా, వృద్ధులకు ఊపిరి తీసుకోలేక పోయినా ఎవరి మీద ఆశవేస్తాం?" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర సమయాల్లో ఈ కేంద్రం పనిచేయకపోవడంతో, ప్రజలు దూరంలోని ప్రైవేటు ఆసుపత్రులు లేదా పట్టణాల వైపు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం మోపుతోందని చెబుతున్నారు.ప్రజలు కోరుకుంటున్నది ఒక్కటే ఈ పి హెచ్ సిని 24/7 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్‌గ్రేడ్ చేయాలి. ప్రతి గ్రామవాసికి అత్యవసర సమయంలో వైద్యసేవలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# భారీ విద్యుత్ వైర్లు కింద అక్రమ నిర్మాణం


**అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది**

**నిర్మాణాన్ని ఆపమని కార్యదర్శి నోటీస్ ఇచ్చిన ఆపని వైనం**

పరవాడ, మే3, మేజర్ న్యూస్:

భారీ విద్యుత్ టవర్ లైన్ క్రిందనే ఐరన్ గడ్డర్లతో మినీ స్టేడియం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు కొందరు. మండలంలో గల గొర్లి వాని పాలెం పంచాయతీలో ఈ అక్రమ నిర్మాణానికి అనుమతులు లేకపోయినా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. గొర్లివానిపాలెం పంచాయతీ వీఎంఆర్డీఏ పరిధిలో ఉండడంతో అక్కడి నుండే ఈ మినీ స్టేడియం నిర్మాణానికి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. అయితే నిర్మాణదారుడు గ్రామపంచాయతీకి నామమాత్రపు దరఖాస్తు చేసి అనంతరం అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడు.గోర్లివానిపాలెం పంచాయతీ సర్వే నెంబర్ 263/7 లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణానికి పాల్పడుతూ ఉండటంతో పంచాయతీ కార్యదర్శి ఇప్పటికే రెండు నోటీసులు జారీ చేయగా వాటిపై కూడా పట్టించుకోకుండా రాజకీయ కారణాలు చూపిస్తూ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ స్టేడియం నిర్మాణానికి రెవెన్యూ నుండి కనీసం వ్యవసాయ భూమి నుండి వాణిజ్య అవసరాల కొరకు భూమార్పిడి కూడా జరగలేదు (ల్యాండ్ కన్వర్షన్) . అనుమతులు లేకుండా భారీ విద్యుత్ లైన్ల కింద అక్రమంగా నిర్మిస్తున్న మినీ స్టేడియం నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో వెంటనే తొలగించకపోతే భవిష్యత్తులో భారీ ముప్పు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు అంటున్నారు .పంచాయతీ అధికారులు మాత్రం తాము నోటీసులు ఇచ్చాము . ఈ అక్రమ నిర్మాణం పై వీఎంఆర్డీఏ అధికారుల దృష్టికి కూడా తీసుకు వెళ్ళాము అయినప్పటికీ అక్రమ కట్టడాన్ని నిర్మానుదారులు నిలుపుదల చేయడం లేదని అంటున్నారు. వి ఎం ఆర్ డి ఏ పరిధిలో అనుమతులు లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ కట్టడం నిర్మాణం జరుగుతోందని అంటూ పంచాయతీ అధికారులు ఆ శాఖ అధికారుల దృష్టికి





తీసుకువచ్చిన వారు కూడా తమకు పట్టనట్లు వ్యవహరించడం వెనుక రాజకీయ కారణాలపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వీఎంఆర్డీఏ అధికారులు మేల్కొని అక్రమ కట్టడాన్ని పూర్తిగా తొలగించకపోతే భారీ విద్యుత్ లైన్ల క్రింద ఐరన్ గడ్డర్లతో రేకులతో స్టేడియం నిర్మాణం జరగడంతో భవిష్యత్తులో భారీ ప్రమాదానికి వారే బాధ్యులయ్యే అవకాశం ఉంది. నిబంధనలు ఒప్పుకోమని తెలిసి భారీ విద్యుత్తు లైను కింద అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు ఈ ప్రాంతంలో ప్రజలు సిద్ధపడుతున్నారు. ఇప్పటికైనా వీఎంఆర్డీఏ, పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు కూడా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి భవిష్యత్తులో అక్కడ ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## క్రీడా కోట మూడు శాతంకు పెంపు హర్షణీయం.

**- జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం.**



అనకాపల్లి, మే 3, మేజర్ న్యూస్: రాష్ట్రంలో డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో క్రీడల కోటాను మూడు శాతానికి పెంచడం హర్షణీయం అని అనకాపల్లి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిరికి వెంకట్రావు, కే.ఎం.నాయుడు పేర్కొన్నారు. అనకాపల్లిలో శనివారం జరిగిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. క్రీడాకారులు, క్రీడాభిమానుల 30 ఏళ్ళ కోరిక ఎట్టకేలకు నెరవేరిందన్నారు. నిర్ణయం తీసుకున్న కూటమి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కృషి చేసిన, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో జరగబోయే అన్ని నియామకాల్లోనూ మూడు శాతం క్రీడా కోటాను అమలు చేయాలన్నారు. పదోన్నతుల్లో కూడా మూడు శాతం క్రీడా కోటాను అమలు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో రాష్ట్రంలో క్రీడలు, వ్యాయామాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రవేశ పరీక్షల ఫలితాలతో నిమిత్తం లేకుండా క్రీడల్లో ఉన్న ప్రతిభ ఆధారంగా నేరుగా ఉద్యోగ నియామకాలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి చేస్తున్న అన్ని కార్యక్రమాలకు తాము కూడా సహకరిస్తామన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మోటూరు నాగేశ్వరరావు, సంఘ ప్రతినిధులు ఎస్.శ్రీనివాసరావు, పీ.వీ.నాయుడు, జి శ్యామ్ ప్రసాద్, గాలి రాజు, బొబ్బిలి అప్పలరాజు, ఎన్.ఎస్. రాజా, ఎస్వీ నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



మునగపాక మే 4 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక లోఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబీసీ కార్పొరేషన్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ సహకారంతో మహిళల సంరక్షణ ధ్యేయంగా వారికి స్వయం ఉపాధి కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమకార్యక్రమాలలోమహిళలకు పెద్దపీట వేస్తూ ఎలమంచిలి నియోజవర్గ అభివృద్ధిలో భాగంగా పలు ప్రాంతాల్లో కుట్టు మిషన్ శిక్షణ టైలరింగ్ కేంద్రాలను ఆ యొక్క గ్రామ నాయకులతో ప్రారంభించడం జరిగినది.మహిళలందరికీ వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మెరుగుపరచడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాలలో 90 రోజులు పాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టుమిషన్ కూడా ఉచితంగా అందజేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఉషారాణి, సర్పంచ్ దిమ్మల అప్పారావు,కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, కాళ్ళ చంద్రమోహన్, , మొల్లెటి సత్యనారాయణ, మొల్లేటి ఆనంద్, పల్లి నరసింగరావు, కర్రీ వాసు, ఎల్లపు సంతోష్, కోయిలాడ గంగాధర్, మల్ల కాళేశ్వరరావు, దాడి ముసలి నాయుడు, ఆడారి ఆనంద సన్యాసినాయుడు , వీర మహిళ కుర్రు సరోజిని, రంగాల సరస్వతి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## మాజీమంత్రి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్ శ్రీను



**పూసపాటిరేగ, మే 3, మేజర్ న్యూస్:** మండలంలోని చల్లవాని తోట గ్రామంలో ఉన్న మాజీ మంత్రి, తెదేపా నేత అయిన పతివాడ నారాయణస్వామి నాయుడును జడ్పీ చైర్మన్ మధ్య శ్రీనివాసరావు వైకాపా నాయకులు పతివాడ అప్పలనాయుడు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్ధన రావుతులతో కలిసి శనివారం పరామర్శించారు. ఇటీవల మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు సోదరుడు అనారోగ్యంతో మృతి చెందడంతో పతివాడ నారాయణస్వామి నాయుడు స్వగృహానికి చిన్న శ్రీను విచ్చేసి పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మాజీ మంత్రి సోదరుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు.

## దేశ అవసరాలు తీర్చేలా పరిశోధనలు ఉండాలి




**నెల్లిమర్ల, మే 3, మేజర్ న్యూస్:** దేశం, సమాజ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పరిశోధనలు జరపాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు పిలుపునిచ్చారు. శనివారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన పరిశోధన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తరువాత సమాజంలో అనేక మార్పులు వచ్చాయన్నారు. పరిశోధకులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపై పరిశోధనలు జరిపితే వారికి మంచి గుర్తింపుతోపాటు సమాజ అవసరాలు తీరుతాయని అన్నారు. కాలం చెల్లిన వాటిపై పరిశోధనలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, పలువురు పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా గురాన అయ్యలు జన్మదిన వేడుకలు



**విజయనగరం టౌన్, మే 3, మేజర్ న్యూస్:** జనసేన నాయకులు గురాన అయ్యలు జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెలుగు ఆశ్రమం, నిరాశ్రయుల వసతి గృహం, చైతన్య ఇన్స్టిట్యూట్ ఫర్ ది లెర్నింగ్ డిసేబుల్డ్ హోమ్ లో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి, జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. అలాగే కోరుకొండ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం 5000 విరాళం అందజేశారు.అనంతరం జీఎస్ఆర్ హోటల్‌లో అభిమానులు సమక్షంలో బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. జిల్లాలోని జనసేన నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలతో అయ్యలు గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను స్ఫూర్తిగా తీసుకుని తన జన్మదినం రోజున అభిమానులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో జనసేన బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## వాడాడ గ్రామంలో భూములు రీ-సర్వే కార్యక్రమం



**బాడంగి, మే 3, మేజర్ న్యూస్:** మండలంలోని వాడాడ గ్రామంలో భూములు రీ-సర్వే పనుల సందర్భంగా శనివారం తాసిల్దార్ సుధాకర్ ఫీల్డ్ సందర్శన నిర్వహించారు ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న రైతులకు రీ-సర్వే ప్రాధాన్యం, విధానం పై సమగ్రమైన అవగాహనా ఆయన కల్పించారు ప్రతి ఒక్కరు తమ తమ భూముల సరిహద్దులను సర్వే సిబ్బందికి చూపించడానికి ముందుకు రావాలని, పూర్తి సహకారం అందించాలని రైతులను ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉప సర్వేయర్, ఆర్ఎస్ డిటి ఎం అప్పలనాయుడు సభ్యులు, వీఆర్వో పి సంతోష్, సచివాలయం సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

## జగన్నాథపురం గ్రామపంచాయతీలో రేషన్ షాప్ ప్రారంభం



**బొబ్బిలి,మే 3: మేజర్ న్యూస్:** మండలంలోని జగన్నాథ పురం గ్రామపంచాయతీలో నూతన రేషన్ షాప్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రౌతు రామమూర్తి నాయుడు, తెంటు కృష్ణమూర్తి నాయుడు మొదటగా కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. అనంతరం, గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ రిబ్బన్ కట్ చేసి రేషన్ డిపోను అధికా రికంగా ప్రారంభించారు. ఎంపీ టీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాలలో పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తెంటు అరుణను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా రేషన్ డిపోకు అపాయింట్ అయిన తెంటు అరుణని సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు అభినందించారు.




# నగర పంచాయతీ అభివృద్ధే ధ్యేయం: సరోజిని



**నెల్లిమర్ల, మే 3, మేజర్ న్యూస్:** కౌన్సిల్ ఆమోదంతో నగరపంచాయతీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, పాలన విషయంలో తనను కొంతమంది నియంత్రిస్తున్నారని చైర్ పర్సన్ బంగారు సరోజిని చెప్పారు. పట్టణంలోని బయిరెడ్డి సూర్యనారాయణ కల్యాణమండపంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్డీయే కూటమిలోని ఓ పార్టీకి చెందిన నాయకులు, కౌన్సిలర్లు పొత్తు ధర్మానికి తూట్లు పొడుస్తున్నారని చైర్ పర్సన్ ఆరోపించారు. తనకు రాజకీయ అవగాహన లేనందువల్ల పాలనలో అన్ని విషయాల్లోనూ తనను నియంత్రించేందుకు ఆ పార్టీ పట్టణ నాయకుడు ఒకరు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగేళ్ళ పాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన ఒక నాయకుడు పాలనా విషయాల్లో తలదూర్చి, తనను పూర్తిగా నియంత్రించారని ఆవేదన వ్యక్తంచేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందే తాను జనసేన పార్టీలోకి మారినట్లు చెప్పారు. తరువాత కూటమి పార్టీకి చెందిన ఇంకో వ్యక్తి తనపై ఆధిపత్యం చెలాయిస్తున్నారని చెప్పారు. కౌన్సిల్ సమావేశాల్లో ప్రవేశపెట్టే అంశాలను సభ్యుల సూచన మేరకే తాను ఆమోదిస్తానని చైర్ పర్సన్ స్పష్టం చేశారు. తాజాగా జరిగిన సమావేశంలో ప్రవేశపెట్టిన కల్యాణ మండపం విస్తరణ, పార్కు ప్రహరీ నిర్మాణం అంశాలను మెజారిటీ సభ్యులు వ్యతిరేకించారు కాబట్టి తాను తిరస్కరించినట్లు వివరించారు. వైసీపీ, టీడీపీ సభ్యులు కలిసి తనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతారని ఇటీవల జోరుగా ప్రచారం జరుగుతోందని, కూటమి ప్రభుత్వంలోని తనపై కూటమిలోని వేరే పార్టీ ఎలా అవిశ్వాసం పెడుతుందని సరోజిని ప్రశ్నించారు. పలు విషయాల్లో కమిషనర్ తో తాను కుమ్మక్కయ్యానన్న ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. జనసేన పార్టీ నాయకులు అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, పాండ్రంకి సత్యనారాయణ మాట్లాడుతూ చైర్ పర్సన్ కు సంబంధించి ఏవైనా లోపాలుంటే టీడీపీ నాయకులు, సభ్యులు జనసేన పార్టీ దృష్టికి తీసుకురావాలని, అంతేగాని కౌన్సిల్ సమావేశాల్లో ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నించారు. అలాగే చైర్ పర్సన్ పిలుపునిచ్చిన సమావేశానికి ఎలా గైర్హాజరు అవుతారన్నారు. కాలువలపై ఆక్రమణలు తొలగించి, పట్టణాన్ని అభివృద్ధి చేసే చర్యలను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. పట్టణాభివృద్ధికి అన్ని పార్టీల సభ్యులు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాలతో కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలిసి నడవాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, బంగారు భానుప్రకాష్, బంగారు శంకరరావు, పలిశెట్టి దొరబాబు, సారిపల్లి శంకరరావు, పలని, సుంకరి ముత్యాలు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**బాడంగి, మే 3, మేజర్ న్యూస్:** మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో సర్వేలన్నీ పూర్తి చేసి గ్రామ అభివృద్ధి సమస్యలు, ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే వాటిని పరిష్కారం చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్) లో నమోదు అయిన సమస్యలపై పూర్తి స్థాయిలో స్పందన ఇవ్వాలని, వన్ టైం ఫీడ్‌బ్యాక్ అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు ఆధార్ ఆధారిత ఈ కేవైసీ అప్డేట్ ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోయిన వారిని 2 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా, ఆధార్ లేని పిల్లల వివరాలను త్వరితగతిన అప్‌డేట్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆయన సూచనలు ఇచ్చారుఈ సమీక్షా సమావేశంలో ఆయన తో పాటు పంచాయితీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంధాలయంలో పిల్లలకు పొడుపు కథలు

**పాలకొండ, మే 3 మేజర్ న్యూస్:** శాఖా గ్రంథాలయం పాల కొండ వేసవి శిబిరంలో భాగంగా ఆరవ రోజు పిల్లలకు రిటైర్డ్ టీచర్ మండల వెంకట రమణ పొడుపు కథలు , సామెతలు చెప్పటం జరిగింది. దానికి ముందుగా డ్రాయింగ్ మాష్టర్ గొర్లె మురళి పిల్లలకు కొన్ని రకాల పెన్సిల్స్ వాటిని ఎలా ఉపయోగించాలో చెప్పారు. ఇంచార్జి గ్రంథాలయ అధికారి గణేష్ బాబు, సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు.






## పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికొక మూలస్తంభం: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం టౌన్, మే 03, మేజర్ న్యూస్: 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం' సందర్భంగా పాత్రికేయ సోదర, సోదరీమణులందరికీ ఎమ్మెల్యే గొండు శంకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. "పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికొక మూలస్తంభం. సత్యాన్ని వెలికి తీసే క్రమంలో, కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పాత్రికేయులు చూపే నిబద్ధత, ధైర్యం అనే మంచి గుణాల కారణంగా వారి నైజం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. సమాజ నిర్మాణం, ప్రగతిలో వారి సేవలు అమూల్యం" అని పేర్కొన్నారు.

## పత్రికా స్వేచ్ఛకు పునర్జన్మ

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం టౌన్, మే 03, మేజర్ న్యూస్

: ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా దేశానికీ, రాష్ట్రానికీ నిష్పక్షపాతంగా సేవలందిస్తున్న విలేఖరులకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన పత్రికా స్వేచ్ఛ ఎంతో కీలకమని, ప్రజల గొంతును వినిపించే విలేఖరులకు ఆయన వందనం చేశారు.ప్రజాస్వామ్యంలో పాత్రికేయులది అత్యంత ముఖ్యమైన పాత్ర అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వాల పనితీరును ప్రశ్నించే, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే శక్తి మీడియాకే ఉందని అన్నారు. నియంతృత్వ పోకడలను ఎదిరించడంలో పాత్రికేయులు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.గత అయిదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో విలేఖరులపై జరిగిన దమనకాండ ప్రజాస్వామ్యానికే కళంకం అని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. ప్రశ్నించిన విలేఖరులపై కేసులు బనాయించడం, బెదిరింపులకు గురిచేయడం, అక్రమంగా అరెస్టులు చేయడం వంటి చర్యలు గత ప్రభుత్వ నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. అయితే, ఎంతగా గొంతు నొక్కాలని ప్రయత్నించినా నిజం మాట్లాడే స్వరం ఎప్పటికీ నిలబడుతుందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విలేఖరుల గౌరవాన్ని, స్వేచ్ఛను పునరుద్ధరించే దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన తెలిపారు. విలేఖరులు ప్రభుత్వానికి శత్రువులు కాదని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే మిత్రులని ఆయన స్పష్టం చేశారుప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ నిజాన్ని గుర్తుంచుకోవాలని రామ్మోహన్ నాయుడు కోరారు. "పత్రికా స్వేచ్ఛ లేకపోతే ప్రజాస్వామ్యం పడిపోతుంది" అనే నిజాన్ని గ్రహించి, సత్యాన్ని కాపాడటానికి, స్వేచ్ఛను నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రజాస్వామ వ్యవస్థలకు పాత్రికేయులే మూలం

### రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, మే 03, మేజర్ న్యూస్:

: 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం' సందర్భంగా పాత్రికేయ సోదర, సోదరీమణులందరికీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాభినందనలు తెలియజేశారు. "పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికొక మూలస్తంభం. సత్యాన్ని వెలికి తీసే క్రమంలో, కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ పాత్రికేయులు చూపే నిబద్ధత, ధైర్యం అనే మంచి గుణాల కారణంగా వారి నైజం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. సమాజ నిర్మాణం, ప్రగతిలో వారి సేవలు అమూల్యం" అని పేర్కొన్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఉగ్రవాద అణచివేత కేంద్ర ప్రభుత్వం వైఫల్యం.**

**నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలి.**

**రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నిరుద్యోగుల హామీలను గాలికి వదిలేసింది.**



నరసన్నపేట మే 3 మేజర్ న్యూస్ :నరసన్నపేట పట్టణంలో స్థానిక సాయి రత్న ఐటిఐ నందు ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అరవింద్, సాంబశివరాజు లు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగాన ఏఐవైఎఫ్ నిలిచిందని అన్నారు . భారతదేశంలో ఉన్న యువత అంతా కూడా దేశ సమగ్రత,సమైక్యత కోసం ఏఐవైఎఫ్ తోడ్పాటు అభినందనీయమని అన్నారు. భారతదేశంలో ఉన్న యువకుల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నప్పటికీ ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతకు మాట ఇచ్చి ఆ మాటను గాలికి వదిలేసారని మండిపడ్డారు, దేశంలో యువతకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి తన మిత్రులైన అంబానీ అదానిలకు ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ ఆస్తులన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తా ఉన్నా దాని ఊసు ఎత్తలేదని మండిపడ్డారు,, మరోపక్క ప్రతి నిరుద్యోగునికి నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చేటువంటి హామీను గాలికి వదిలేసారని మండిపడ్డారు,, నిరుద్యోగులకు యువతకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువకులతో తీవ్రవాదాన్ని వ్యతిరేకించాలని ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వసంత్, క్రాంతి, వాసు, శ్యామ్ యువత పాల్గొన్నారు

## ఎట్టకేలకు ప్రారంభమైన ఎస్ డబ్ల్యూ పి సి పనులు



మెలియాపుట్టి... మే 3. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండల కేంద్రంలో గత కొన్ని ఏళ్ల నుంచి చెత్త సంపద కేంద్రం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కూటమి ప్రభుత్వము పాలనలో మెలియాపుట్టి మండల కేంద్రంలో ఉపాధి హామీ నిధులతో సుమారు 5 లక్షల రూపాయలతో చెత్త సంపద కేంద్ర నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ పనులను శనివారం వెండర్ అనపాన రాజశేఖర్ రెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతిరావు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య సందర్శించారు.

## ఉరుములు మెరుపులతో వర్షం



మెలియాపుట్టి.. మే 3. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండల కేంద్రంతో పాటు చాపర, కోసమాల, వసుంధర, జాడుపల్లి , బందపల్లి తదితర గ్రామాలలో ఈదురు గాలులు , ఉరుములు మెరుపులు తో శనివారం వర్షం కురిసింది. ఉదయం నుండి భానుడు భగభగకు ప్రజలు, పిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సాయంత్రం ఒక్కసారి దట్టమైన మేఘాలు ఏర్పడి వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. ఈ వర్షంతో జీడి, మామిడి ఇతర వాణిజ్య పంటలకు నష్టం చేకూరుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం ఆరబోసిన రైతులు ఇమ్ము చేసుకోవడానికి ఇబ్బందులు పడ్డారు. వేసవిలో వర్షం కురవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సెలవుల్లో తరగతులు నిర్వహించరాదు



**- ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు.**

**- మండల విద్యాశాఖ అధికారులు...**

నరసన్నపేట మే 3 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండలంలోని ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు శనివారం మధ్యాహ్నం మండల విద్యాశాఖ కార్యాలయం నందు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రవేట్ విద్యాసంస్థలన్నీ తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు అతిక్రమించిన విద్యాసంస్థలపై ప్రభుత్వ నిబంధనల మేరకు కఠిన చర్యలు చేపడతామని అన్నారు. విద్యాహక్కు చట్ట ప్రకారము 12(1) నిబంధన మేరకు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవేశాలకు సంబంధించిన ఆన్లైన్ డేటా పూర్తి చేయవలసిందిగా సూచించారు. ఎస్ ఏ 2 ఆన్లైన్ మార్కులు పూర్తి చేయని పాఠశాలలు వెంటనే పూర్తి చేయాలని, యుడైస్ ప్లస్ లో ప్రోగ్రెషన్ ఆక్టివిటీ పూర్తి చేయవలసిందిగా సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని పాఠశాలలు వేసవి సెలవులు ప్రకటించాలని, సమ్మర్ కోచింగ్ పేరిట విద్యాసంస్థలలో తరగతులు నిర్వహించరాదని, అలా నిర్వహించిన వారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రధానోపాధ్యాయులు పై విషయాలను గమనించి తగు చర్యలు చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారులు సూచించారు. ఈ సమావేశంలో నరసన్నపేట మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కులగణన చేయాలనే కేంద్ర క్యాబినెట్ నిర్ణయంపై హర్షం

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసిన జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్**



**విశాఖపట్నం మే 3 మేజర్ న్యూస్:** జనాభా లెక్కల్లో కుల గణన చేయాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల జ్యోతిరావు పూలే ఆల్ ఇండియా ఓబీసీ జాతీయ అధ్యక్షులు పోతల ప్రసాద్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు వెల్లడించారు. ధర్మబద్ధంగా న్యాయబద్ధంగా బీసీ కులాల నిష్పత్తి ప్రకారం ఆయా కులాలకు రాజ్యాధికారంలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఎస్సీ ఎస్టీల తరహాలో బీసీలకు ఎంపీ ఎమ్మెల్యే సీట్లలో రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. కేవలం రాజకీయ న్యాయమే కాకుండా ఆర్థికంగా బీసీలను బలోపేతం చేసేందుకు తమ జనాభా నిష్పత్తి మేరకు తగిన ఆర్థిక వనరులు బ్యాంకు లోన్లు, పథకాలు అందించాలని విజ్ఞప్తి చేసారు. బీసీ కులాల అభివృద్ధికి తమ జనాభా నిష్పత్తి మేరకు వెనుకబడిన కులాల అందరికీ వారి వారి వాటా మేరకు నూతన పథకాలు ప్రకటించాలని పేర్కొన్నారు. ఇదిలావుండగా కులగనన చేయాలని సుప్రీంకోర్టులో తను న్యాయపోరాటం చేశానని వెల్లడించారు. తాను దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. కేవలం న్యాయపోరాటమే కాకుండా ఢిల్లీలో భారీ ఎత్తున ఆందోళనలు, సదస్సులు నిర్వహించామని అన్నారు. రాహుల్ గాంధీ, జేపీ నడ్డా, సుప్రియ సులే లాంటి అనేకమంది కీలక నాయకులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. కుల గనన చేయాలని ఢిల్లీలోని కీలక నాయకుల పైన కేంద్ర ప్రభుత్వం పైన అన్ని మార్గాల్లో ఒత్తిడి తీసుకొచ్చామని వెల్లడించారు. తాము చేసిన ఉద్యమాలు ఫలించాయని, మాలాగే అనేక సంఘాలు ఈ ఆందోళనను ఉధృతం చేశాయని అన్నారు. తాము చేసిన ఉద్యమం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందని, వచ్చే జనాభా లెక్కల్లో కులాల లెక్కలు తీస్తామని నిర్ణయం తీసుకుందని అన్నారు. బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య అనేక కీలక రంగాలలో సంపూర్ణ న్యాయం జరగాలనే తన పోరాటంలో కులగణన మొదటి అడుగు అని చెప్పారు. తమ తొలి ఉద్యమం విజయ సాధించిందని అన్నారు. చివరకి పోరాటం లో అరెస్టులు సైతం లెక్క చేయలేదని తెలిపారు. కులగుణం ప్రధాన మంత్రి మోదీ ఓబీసీ ప్రజలకు ఇవ్వడం పై మరోసారి కృతజ్ఞతలు తెలుపుతునట్లు చెప్పారు.

## దీర్ఘకాలిక రుగ్మతలకు ఆయుర్వేదంతో ప్రయోజనం



**సీతానగరం మే 3 మేజర్ న్యూస్:** దీర్ఘకాలికంగా ఉన్న పలు రుగ్మతలకు ఆయుర్వేదంతో మంచి ఫలితాలు ఉంటాయని బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి పేర్కొన్నారు. చెల్లంనాయుడువలస గ్రామంలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పలు అనారోగ్య లక్షణాలు, సమస్యలతో శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు డాక్టర్ హేమాక్షి ఆరోగ్య తనిఖీలు చేపట్టారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను స్పష్టంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా వాత వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులు, శ్వాసకోశ రుగ్మతలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చర్మ సంబంధిత సమస్యలు మరియు వేసవిలో ప్రబలే సమస్యలకు ఆయుర్వేద మందులు అందజేసారు. వృద్ధులు, మధ్య వయస్సులు, పిల్లలు శిబిరాన్ని ఎక్కువగా వినియోగించుకున్నారు. మందులు వినియోగించే విధానాన్ని వారికి క్షుణ్ణంగా వివరించారు. డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ మన పరిసరాల్లో అనేక ఆయుర్వేద ఔషధ గుణాలున్న మొక్కలు ఉన్నాయని ప్రాచీన కాలం నుండి మన ఆయుర్వేద వైద్య విధానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని దీర్ఘకాలికంగా ఇబ్బంది పెడుతున్న పలు రుగ్మతలకు ఆయుర్వేదంతో ఉపశమనం కలుగుతుందని, అలాగే మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుందని అవగాహన కల్పించారు. ప్రస్తుత జీవన విధానంలో యోగా అలవాటు చేసుకోవాలని మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. వేసవి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఏఎన్ఎం పద్మ, ఫార్మాసిస్ట్ హైమ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యర్రచెరువులో మట్టి తవ్వకాలు నిషేధం

**మెరకముడిదాం మే 3 మేజర్ న్యూస్:** గర్భాం గ్రామములో గల ఎర్ర చెరువు లో ఎవరైనా అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తే శిక్షకు అర్హులు అని గర్భాం గ్రామ పంచాయతీ ఈవో ఇద్దెబోని. విశ్వనాథం హెచ్చరికలు జారీ చేశారు. శనివారం గ్రామ సర్వేయర్ జానకీ రామ్, గ్రామ వి ఆర్ ఏ తో కలిసి యర్ర చెరువులో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈవో విశ్వనాథం మాట్లాడుతూ ప్రభుత్వ భూములు గానీ గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్న భూములు గానీ ప్రైవేటు వ్యక్తులు అన్యాక్రాంతం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎర్ర చెరువులో తరచూ మట్టి తవ్వకాలు జరుగుతున్నందున ఆ విషయంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అధికారులు ఈ విధంగా స్పందించినట్లు తెలియజేశారు.

## డాక్టర్ వరుణ్‌కుమార్‌కు 177వ ర్యాంక్



**విజయనగరం టౌన్, మే 3, మేజర్ న్యూస్:** విజయనగరానికి చెందిన డాక్టర్ జక్కువ వరుణ్ కుమార్ నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలు జాతీయస్థాయిలో 177వ ర్యాంకు సాధించారు. వరుణ్ కుమార్ తన ఎంబిబిఎస్ ను శ్రీకాకుళం జిల్లా జేమ్స్ వైద్య కళాశాలలో అభ్యసించారు. అనంతరం మంగళగిరిలోని ఎన్ఆర్ఐ లో వైద్య విద్యలో ఎండి పూర్తి చేశారు. వరుణ్ కుమార్ తల్లిదండ్రులు జక్కువ కృప మహేశ్వర రావు, జోత్స్నలు. కృపామహేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా చేసి ఉద్యోగ విరమణ చేశారు. తల్లి సాధారణ గృహిణి. వరుణ్ కుమార్ సోదరుడు జక్కువ వినోద్ కుమార్ కూడా అమలాపురంలోని కిమ్స్ వైద్యశాలలో జనరల్ సంవత్సరం చదువుతున్నారు. విజయనగరంలోని కే ఎల్ పురంలో నివాసం ఉంటున్న డాక్టర్ వినోద్ కుమార్ జాతీయస్థాయిలో 177వ ర్యాంకు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి



**గరుగుబిల్లి, మే3, మేజర్ న్యూస్:** ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల ఆధునిక వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవ సాయంపై దృష్టి సారించాలని రస్తాకుంటు బాయి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎస్ ధ్రువ కోరారు. మండల పరిధిలోని గిజబ గ్రామంలోని రామాలయం వద్ద శనివారం రైతు సదస్సు, మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేట్ డాక్టర్ ఎం భరతలక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఎగుమతి అనుకూలంగా ఉన్న పంటలు పండి స్తే అధిక లాభాలు పొందవచ్చున్నారు. ఆధునిక వ్యవసాయ పరికరాలతో నూతన విధానంలో పంటలు సాగు చేపట్టాలన్నారు. అరటి మరియు వరిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎస్ ధ్రువ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలన్నారు. విద్యార్థులు గ్రామీణ పంటలు సాగు పద్ధతులపై అవగాహన పెంచు కోవా లని సూచించారు. సీతంపేట అగ్రి కల్చర్ రిజిస్ట్రేషన్ వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీనారాయణ అరటి పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధ తులు గురించి తెలిపారు. విద్యా ర్థులు తయారు చేసిన ప్రదర్శనలు మరియు గ్రోమోర్ కంపెనీ సిబ్బంది సందర్శనకు ఉంచిన పలు రకాల ఎరువులు మరియు పురుగులు మందులు గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో నైరా వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వై రాజ శేఖర్, వ్యవసాయ శాస్త్రవేత్త మరి యు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు డాక్టర్ ఎం అనంత్ విహారి, డాక్టర్ ఎం స్రవంతి, డాక్టర్ అమృతవీణ, ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణము నాయుడు, జట్టు ట్రస్ట్ ఇంచార్జ్ ప్రహ రాజ్, మరడాన గౌరీశంకర్రావుతో పాటు పలు రైతులు ఈసదస్సులో పాల్గొ న్నారు.

## విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలి



**బొబ్బిలి, మే 3: మేజర్ న్యూస్:** గొల్లపల్లి దాడి తల్లి అమ్మవారి గుడి దగ్గర విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని సంబంధించిన ఇంజనీరింగ్ సిబ్బందిని కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు శనివారం కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ లతో గొల్లపల్లి దాడితల్లి అమ్మవారి సినిమానోత్సవం సందర్భంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొల్లపల్లి వనంగుడి వద్ద ఉన్న ఖాళీ స్తంభములకు లైట్లు వేయించాల్సిందిగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వారికి ఆదేశించారు. శ్రీ వేణుగోపాల హై స్కూల్ ఎదురుగా ఉన్న గార్బేజ్ వలనరబుల్ పాయింట్లు క్లియర్ చేయించి పరిశుభ్రంగా ఉంచాల్సిందిగా శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. పాట్ హోళ్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వారికి ఆదేశించారు. పండుగకు సమయం తక్కువగా ఉన్నందున ఇంకనూ చేపట్టాల్సిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## సంకిలి చక్కెర పరిశ్రమ మూత పడకుండా చూడాలి




**బొబ్బిలి, మే 3: మేజర్ న్యూస్:** సంకిలి చక్కెర పరిశ్రమ మూత పడకుండా చూడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.గోపాలం డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యక్రమంలో శనివారం ఆయన మాట్లాడుతూ విజయనగరం ఉమ్మడి జిల్లాలో ఉన్న లచ్చయ్యపేట, భీమసింగి చక్కెర పరిశ్రమలు మూత పడడంతో చెరకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో చెరకు సాగు విస్తీర్ణం బాగా తగ్గిందన్నారు. జిల్లాలో ఉన్న సంకిలి చక్కెర పరిశ్రమను మూసివేసి బీర్ కంపెనీ పెట్టాలని యాజమాన్యం చూస్తుందని ప్రభుత్వం స్పందించి చక్కెర పరిశ్రమ నడిచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వినమాత్రయాలు, ఆయుధ భాండాగారం వలన రైతులకు ఉపయోగం లేదని, దేశానికి తిండి పెడుతున్న రైతులను ఆదుకునేందుకు చక్కెర పరిశ్రమలను సక్రమంగా నడిపించాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతులతో ఆందోళన చేస్తామన్నారు. ఆయనతో రైతు సంఘం నాయకులు రెడ్డి త్రినాధ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి. శంకరరావు ఉన్నారు.

# ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు ప్రారంభం




**ఆరిలోవ, మే 3, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 11వ వార్డు పరిధిలో గల డ్రైవర్స్ కాలనీలో శనివారం ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, మహిళలు వాళ్లు కాళ్ళ మీద వాళ్లు నిలబడాలని ఆలోచనతో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఉచితంగా మహిళలకు టైలరింగ్ శిక్షణ అందించి , శిక్షణ అనంతరం ఉపాధి అవకాశం కింద ఉచితంగా కుట్టుమిషన్లు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రతి మహిళ తప్పనిసరిగా 90 రోజులు శిక్షణా తరగతులకు హాజరవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుతరావు, వార్డ్ అధ్యక్షులు ముగడ రాజారావు, ఒమ్మి సన్యాసిరావు, ఏపీడి శ్రీరామ్, సి ఓ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికే వార్డు సందర్శన



**నెల్లిమర్ల, మే 3, మేజర్ న్యూస్:** సమస్యలు పరిష్కరించడానికే వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ ఎ తారక్ నాథ్ చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావుతో కలిసి 1, 19, 20 వార్డుల్లో శనివారం వార్డు సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వార్డుల్లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా వార్డుల్లో పారిశుధ్యం, తాగునీటి నిర్వహణ, రహదారులు, వీధి దీపాల నిర్వహణ ఎలా ఉం దని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కింతాడ కళావతి, తుమ్మ భారతి, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఉమా భాస్కర్, టౌన్ ప్లానింగ్ సూపరువైజర్, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సత్య సాయి ప్రేమవాహిని రథం ఊరేగింపు



**లక్కవరపుకోట,మే 3: మేజర్ న్యూస్:**లక్కవరపుకోట మండల కేంద్రం లో పుట్టపర్తి సత్య సాయి సాయిరాం స్వామివారి ప్రేమ ప్రవాహిని రథం ఊరేగింపు మహొత్సవాన్ని కన్నుల పండుగగా ఎంతో వైభవంగా శనివారం సాయి భక్తులు నిర్వహించారు అన్ని గ్రామాల గుండా ఈ రథం యాత్ర కొనసాగుతుండగా శనివారం ఎల్ కోట గ్రామానికి రథం రాగా సాయి భక్తులు మేళ తాళాలతో కలశాలతో ఎదురు వెళ్లి భక్తి శ్రద్దలతో ఊరేగింపు నిర్వహించారు కోమటి పేటలో గల సాయి మందిరం వరకు ఊరేగింపు నిర్వహించి స్వామివారికి ప్రత్యేక హారతి ఇచ్చి ప్రసాద పంపిణీ సాయి సేవకులు చేసారు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్వామి వారి రథంను దర్శించి పూజలు చేసారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మానవ సేవే పరమవదిగా జీవించి ప్రేమ జీవుల మధ్య ప్రేమ తత్వము యొక్క విశిష్టతను తెలిపి ప్రజల గుండెల్లో భగవంతుడిగా నిలిచిన సత్య సాయి ఎంతో గొప్పవారు అన్నారు ఈ కార్యక్రమం లో శ్రీనాధుం పెదబాబు సంగం సతీష్ ఇతర సాయి భక్తులు పాల్గొన్నారు.

# పూరిలో పట్టుబడ్డ జంట హత్యల నిందితుడు

- నిందితుని కోసం 10 బృందాల గాలింపు
- దొంగిలించిన సొత్తు పూరీలోనే అమ్మకం
- వివరాలు వెల్లడించిన సీపీ శంఖబ్రత బగ్చీ



**విశాఖపట్నం, మే 3, మేజర్‌న్యూస్ :** దువ్వాడ వృద్ధ దంపతుల హత్య మిస్టరీని నగర పోలీసులు ఛేదించారు. కేవలం డబ్బు కోసమే వృద్ధ దంపతులను హత్య చేసి నిందితుడు ఒరిస్సా రాష్ట్రం పారిపోయాడు. ఈ సంఘటనకు సంబంధించి విశాఖ పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బగ్చీ అందించిన వివరాలిలా ఉన్నాయి. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు దొరక్కపోయినా గంటల వ్యవధిలోనే కేసును చేదించి, నిందితుడ్ని గుర్తించిన నార్త్ ఏసీపీ, భీమిలి, ఆనందపురం సీఐలు, ఎస్ఐలు, సిబ్బందిని విశాఖ పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బగ్చీ అభినందించారు. ఏప్రిల్ 25న దువ్వాడ రాజీవ్ కాలనీలో హత్య జరిగినట్లు 112 కాల్ రాగా వెంటనే దువ్వాడ సిఐ, సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుని కోసం గాలింపు చేపట్టారు. క్లూస్ టీమ్ ను తీసుకుని వెళ్లి ఆ ఇంటి యొక్క తలుపులు ఓపెన్ చేసి చూడగా జంట హత్యలు జరిగినట్లు గుర్తించి పిర్యాది ఇచ్చిన రిపోర్టు ఆదారముగా దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు చనిపోయిన మహిళ ఫోన్ నెంబర్ కాల్ డాటాను, ఆ ఫోన్‌ని తనిఖీ చేయగా కాల్ డాటాలో వున్న ఒక ఫోన్ నెంబర్ని డిలీట్ చేయడంతో ఆ ఫోన్ నెంబర్ మీద అనుమానంతో ఆ నంబరు గల వ్యక్తిని తీసుకొని వచ్చి విచారించగా నిందితుని ఆచూకీ లభ్యమైంది. మృతురాలి ఫోన్ లోని కాల్స్ ను వెరిఫై చేసి రాణి శర్మ అనే పేరు గల ఫోన్ నెంబరుకు కాల్ చేస్తుండగా ఆ ఫోన్ నెంబర్ స్విచాఫ్ వచ్చింది. దీంతో ఆ నెంబర్ మీద అనుమానంతో ఆ ఫోన్ నెంబర్ గురించి విచారించగా సదరు ఫోన్ నెంబర్ రాణిశర్మ భర్త ప్రసన్నకుమార్ వాడుతున్నట్లు, ఆ వ్యక్తి మృతురాలు ఇంటికి వచ్చి రెండు రోజుల్లో ఇస్తాను అని నమ్మించి రూ. 5000 అప్పుగా మృతురాలి వద్ద తీసుకొని తిరిగి ఇవ్వనందున, ఆ డబ్బులు గురించి అడుగుతున్నట్లు తెలిసింది. ప్రసన్న కుమార్ మిశ్రా యొక్క స్నేహితులను సంప్రదించగా, అతని స్నేహితులు పోలీసుల వద్ద వున్న ఫోటోలు చూసి అతనే ప్రసన్నకుమార్ మిశ్రా అని గుర్తించారు. అలాగే సదర మిశ్రా అప్పులతో బాధపడుతున్నారు అని చెప్పి, ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర్లో ద్వారకా నగర్ ఏరియాలో ఒక డార్మెటులో వుండేవాడు అని కూడా చెప్పి, అతని సొంత వూరు పూరీ ఒరిస్సా అని తెలియచేశారు. దీంతో ప్రత్యేక బృందాలు గాలింపులో రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్లేస్ లో చనిపోయిన వ్యక్తి తాలుక బండి ట్రేస్ అయినట్లు ఆ బండి తీసుకెళ్లినది కూడా ప్రసన్నకుమార్ మిశ్ర అని రైల్వే స్టేషన్ పార్కింగ్ లో వున్న సీసీ ఫూటేజ్ ద్వారా నిందితుణ్ని గుర్తించారు. ప్రత్యేక బృందాలు ఒరిస్సా లో ని పూరీ దగ్గర ముద్దాయి ప్రసన్నకుమార్ మిశ్రాను పట్టుకొని, దొంగలించిన సొత్తును అమ్మగా వచ్చిన డబ్బులలో అతని వద్ద నున్న రూ. 4,18,400/- స్వాధీనం చేసుకున్నారు. మృతురాలి మెడలో ఉన్న బంగారం ఆభరణాలను దొంగిలిస్తే తన మొత్తం అప్పులు తీరిపోతాయని భావించి ఈ రెండు హత్యలు చేసినట్టు నిందితుడు మిశ్రా ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు దొరక్కపోయినా గంటల వ్యవధిలోనే కేసును చేదించి, నిందితుడ్ని గుర్తించిన నార్త్ ఏసీపీ, భీమిలి, ఆనందపురం సీఐలు, ఎస్ఐలు, సిబ్బందిని విశాఖ పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బగ్చీ అభినందించారు.

# పేద విద్యార్థికి 'వాసుపల్లి' ఆర్థికసాయం..



**విశాఖపట్నం, మే 3, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఒక పేద విద్యార్థినికి కళాశాల ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. 36వ వార్డు కు చెందిన పొడుగు జోష్ణవి కు ఆశీలమెట్ట కార్యాలయంలో రూ. 5000 రూపాయలు నగదును వాసుపల్లి అందజేశారు. విద్య, వైద్యం పేదలకు అందించడంలో తనవంతు సాయంగా నిర్విరామ సేవలందిస్తున్నానని వాసుపల్లి వెల్లడించారు. వైఎస్ఆర్సిపి అంటేనే పేదల పార్టీ అని, వైయస్సార్ ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి వ్యా వైద్యం కార్పొరేట్ స్థాయిలో పేదలకు అందించడమే లక్ష్యంగా పని చేసి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారన్నారులి. నేడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పాలన అందక పేదప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. అమ్మ ఒడికి సున్నం పెట్టారని, భవిష్యత్తులో మెడికల్ చేయాలనుకునే విద్యార్థులకు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తే వాటిని కూటమి ప్రభుత్వం వచ్చి నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. చిత్తశుద్ధి లేనీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విద్యా వైద్యాన్ని అటకెక్కించారని అన్నారు. కార్యక్రమంలో 34 వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, సౌత్ బూత్ కమిటీ ప్రెసిడెంట్ 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజుబ్ ఖాన్, జగన్నాథ స్వామి టెంపుల్ మాజీ ధర్మకర్త కట్టుముంచు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ దక్షిణంలో వంశీ సుడిగాలి పర్యటన



**(విశాఖపట్నం, మేజర్ న్యూస్)**

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సుడిగాలి పర్యటన చేశారు. పలువార్డుల్లో పర్యటించి అక్కడ గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న గృహనిర్మాణ సమస్య పరిష్కారదిశగా అధికారులతో కలిసి అడుగులు వేశారు. ముందుగా 35 వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడ వేలంపేట లక్ష్మీ నగర్ గృహా సమస్యను స్థానికులతో మాట్లాడారు. తాము గత ఐదు దశాబ్దాలుగా ఇదే స్థలంలో ఉంటున్నామని, అయితే ఇక్కడ ఇల్లు నిర్మిస్తామని చెప్పిన పాలకులు జీవీఎంసీ అధికారులు.. ఆ దిశగా చర్యలు చేపట్టలేదని ఎమ్మెల్యే ముందు వాపోయారు. ఈ సమస్య తన దృష్టికి రావడంతోనే అధికారులతో కలిసి ఇక్కడకు రావడం జరిగిందని స్థానికులకు వంశీ చెప్పడంతో వారు అనందం వ్యక్తం చేశారు. అనంతరం అపరిష్కృతంగా ఉన్న ఇళ్ల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎన్ని కుటుంబాలు నివాసం ఉంటున్నాయో ఆరా తీసిన ఆయన అందరికీ లబ్ధి చేకూరేలా ఇల్లు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులు తెలియజేశారు. అనంతరం 42 వార్డులో ఇంద్రానగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడ త్వరలో నిర్మించబోయే ఇళ్ల నిర్మాణంపై అక్కడ నివాసితులతో చర్చించారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజలందరూ ఇళ్ల నిర్మాణం పూర్తయ్యే వరకు వేరొక చోట నివాసానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. చివరిగా 27 వార్డులో వీటి కాలేజీ ఉన్న ప్రాంతాన్ని వంశీ పర్యటించారు. అక్కడ కూడా నిర్మించబోయే గృహ నిర్మాణం పై స్థానిక కార్పొరేటర్, ప్రజలు, నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో జోన్ 4 కమిషనర్ మల్లయ్య నాయుడు, జోన్ 5 కమిషనర్ రాము, జోన్ 3 జోనల్ కమిషనర్ శివప్రసాద్, స్థానిక వార్డ్ కార్పొరేటర్‌లు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 7న ఆదివాసి సభను జయప్రదం చేయండి



**గుమ్మలక్ష్మీపురం, మే 3 మేజర్ న్యూస్:** మే 7వ తేదీ గుమ్మలక్ష్మీపురం లో జరగబోయే ఆదివాసి ఆత్మ గౌరవ సభ ర్యాలీ సభకు ఆదివాసి నిరుద్యోగ యువతీ,యువకులు, ఆదివాసి సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు,తాజా, మాజీ ప్రజా ప్రతినిధులందరు పార్టీలకు అతీతంగా ఈ ర్యాలీ,సభకు పెద్ద ఎత్తున హాజరవ్వాల్సిందిగా పిలుపునిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయ ఉద్యోగ ప్రకటన లో గిరిజనులకు నష్టం కలుగుతుందని,ఎన్నికల హామీ ప్రకారంగా ముందుగా జీవో నెంబర్ 3 కి బదులుగా కొత్త చట్టం తీసుకువచ్చి అప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. 2025 డీఎస్సీలో ఏజెన్సీ పోస్టులు గాని తీస్తే రాబోయే 40 సంవత్సరాల వరకు పోస్టు ఉండవని ఆదివాసి సంఘాలు ఆదోని వ్యక్తం చేశారు.జీవో నెంబర్ 3 కి బదులుగా కొత్త జీవో తీసుకురావాలని,గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఎమ్మెల్యేలతో కమిటీ వేసినట్లయితే ఆ తర్వాత గవర్నర్కి జీవో 3 గురించి చెప్పడం జరుగుతుందనీ, అప్పుడు జీవో నెంబర్ 3 కి బదులుగా కొత్త జీవో తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు. అప్పుడు ఆదివాసి బిడ్డలకు 100% శాతం పోస్టులు ఆదివాసి ప్రాంతాల్లో 100% ఆదివాసులకే పోస్టులు వస్తాయని ట్రైబల్ రైట్స్ ఫోరం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులుగా కోటేశ్వరరావు



**పాలకొండ, మే 3 మేజర్ న్యూస్:** రాష్ట్ర శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రుద్ర కోటేశ్వరరావుకు పాలకొండ సంఘ ప్రతినిధులు శిష్టకరణ సంఘ ప్రతినిధులు అభినందనలు తెలిపారు రుద్ర కోటేశ్వరరావు శిష్టి కరణ సంక్షేమం సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అలాంటి వ్యక్తికి పదవ రావడం సంతోషించి దగ్గర విషయం అన్నారు పాలకొండలో మరింత ఐక్యతగా ఉండే సంఘమాభివృద్ధికి పనిచేస్తామన్నారు అభినందనలు తెలిపిన వారిలో సాహిని శ్రీనివాసరావు బాసూరకాంతారావు ఏ వి ఆర్ మూర్తి పాలవలస రమేష్ కొట్టిస శేఖర్ తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం



**గరుగుబిల్లి, మే 3, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యం లో నిర్వహిస్తున్న వేస వి శిక్షణ శిబిరం కొన సాగుతోంది. వేస వి శిక్షణ శిబిరంలో భాగముగా ఉపాధ్యా యులు చల్లారపు వర ప్రసాద్ విద్యార్థులకు కథలు చెప్పడం, పాటలు పాడిం చడం ,స్పోకెన్ ఇంగ్లీష్ , ఆటల పోటీలు తోపాటు క్విజ్ పోటీలు, నిర్వహించారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమమును రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచా లకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంధా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంధాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు మధు సూదనరావు కోరారు.ఈకార్యక్రమం లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి బదిలీలు



**పార్వతీపురం, మే 3, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో వివిధ పోలీసు స్టేషనులో గత నాలుగు సం.ల పైబడి పని చే స్తున్న, ఏఎస్సై, హెడ్ కానిస్టే బుల్స్, పోలీసు కానిస్టేబుల్స్ కు మే 03న జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి , సాధారణ బదిలీల్లో భాగం గా జిల్లా వ్యాప్తంగా 74మంది పోలీస్ సిబ్బందిని బదిలీచేశారు. మొత్తం 74 మందిలో 04 గురు ఏఎస్సైలకు, 24 మంది హెడ్ కానిస్టేబుళ్లకు 46 మంది కాని స్టేబుళ్లకు బదిలీ చేశారు.

## కార్మిక చట్టాలపై అవగాహన కల్పించిన సివిల్ జడ్జి హర్షవర్ధన్



**పాచిపెంట, మే 3, మేజర్ న్యూస్:** మే డే దినోత్సవం సంద ర్భంగా కార్మిక చట్టాలపై సాలూరు సివిల్ జడ్జి మరియు లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ అవగాహన కల్పిం చారు. మండలంలో మిర్తి వలస గ్రామంలో హైకోర్టు ఆదేశాల మేరకు కార్మిక చట్టాలపై అవగా హన సదస్సును పాచిపెంట పోలీ సు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జ్ మరియు లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ కార్మి క చట్టాల పై అవగాహన కల్పిస్తూ మోటార్ కార్మికులు ప్రమాదం జరిగినప్పుడు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ తో పాటు కుటుంబ పోషణ నిమిత్తం బాధ్యత పరిహారం చట్టం ఉందని అందరూ అవగాహన చేసుకోవాలని తెలిపారు. అలాగే ఎవరైనా న్యాయ సహాయం కొరకు మండల న్యాయ సేవా సదస్సును సంప్రదించ వచ్చునని తెలిపారు. ఎవరికైనా సమాజంలో అన్యాయం జరిగినట్లు అనిపిస్తే నేరుగా న్యాయస్థానాలను ఆశ్రయించి వచ్చినని సూచిం చారు. సీనియర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీల్ల జగ న్నాథం పలు చట్టాల గురించి మరియు మే డే ఆవిర్భావం గురించి తెలిపారు. ఈ కార్యక్ర మంలో సాలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణ, ఎస్సై కే వెంకట్ సురేష్ మోటార్ వెహికల్ చట్టం గూర్చి తెలిపారు. సాలూరు సీనియర్ న్యాయవాదులు గంట అప్పలనాయుడు, సి వి హెచ్ శర్మ పలు చట్టాల గురించి తెలిపారు.




## పిల్లల బర్త్ సర్టిఫికేట్ల దరఖాస్తుల స్వీకరణలో అలసత్వం వద్దు

### జాయింట్ కలెక్టర్ శోభిక



**పార్వతీపురం, మే 2,మేజర్ న్యూస్ :** జిల్లాలోని 0–6 ఏళ్ల లోపు వయసు గల పిల్లలకు జారీచేయనున్న బర్త్ సర్టిఫికేట్లకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణలో అలసత్వం వద్దని సంయుక్త కలెక్టర్ మండల అదికారులను ఆదేశించారు. శుక్రవారం నాటికి దరఖాస్తుల స్వీకరణ పూర్తిచేయాల్సి ఉన్నప్పటికీ సీతంపేట, బలిజిపేట,భామిని,గరుగుబిల్లి,జియ్యమ్మ వలస, పాలకొండ, పార్వతీపురం మరియు సాలూరు అర్బన్ ప్రాంతాల్లో ఇప్పటివరకు దరఖాస్తులు స్వీకరించక పోవడంపై ఆమె ఆరా తీసారు. శనివారం ఉదయం నాటికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని అన్నారు. బర్త్ సర్టిఫికేట్లు మంజూరైతే, ఈ నెలాఖరులోగా పిల్లలకు ఆధార్ కార్డులు వస్తాయని, కావున దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పలు అంశాలపై ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.నరేగా పనుల్లో కూడా అధికారులు మరింత ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సగటు దినసరి వేతనం రూ.300/- లుగా ఉండేలా అధికారులు చొరవ చూపాలని తెలిపారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఫారంపాండ్లు ఏర్పాటుకు అనువుగా ఉంటుందని, కావున దీనిపై దృష్టి సారించి ప్రతీ గ్రూపు కనీసం ఐదు ఫారంపాండ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారంపాండ్లతో పాటు చెరువుగట్లపై పనులు, చెక్ డ్యాములు వంటి పనులను చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది నరేగాలో 5వేల ఎకరాల్లో కొబ్బరిని పెంచేందుకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన అంచనాలను ఈ నెల 9వ తేదీలోగా అందజేయాలని అన్నారు.జిల్లాలో చేపడుతున్న గృహ నిర్మాణాలలో ఇంజినీరింగ్ అదికారులు చొరవ చూపేలా మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జెసీ ఎంఎస్ఓలను ఆదేశించారు. వివిధ పథకాల గృహాలతో పాటు ముఖ్యంగా పీఎం జన్ మన్ పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జేసీ స్పష్టం చేసారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే దరఖాస్తులను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం రోజున వచ్చే దరఖాస్తులన్నీ వచ్చే సోమవారానికి ఏ ఒక్కటీ పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. పరిష్కరించదగిన సమస్యలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిష్కరించలేని వాటిపై అందుకు గల కారణాలతో కూడిన వివరణ ఇవ్వాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, గృహ నిర్మాణ సంస్థ, డీఆర్డీఏ, డ్వామా, పీడీలు డా. పి.దర్మచంద్రారెడ్డి, ఎం.సుధారాణి, కె.రామచంద్రరావు, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, పంచాయతీ అధికారులు కె.రాబర్ట్ పాల్, బి.శ్యామల, డా. ఎన్.మన్మదరావు, టి.కొండలరావు, మునిసిపల్ కమిషనర్లు, మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్య కిట్లు తయారీ: ఏవో అవినాష్



**సీతానగరం మే 3 మేజర్ న్యూస్:** మండలం గుచ్చిమి ఆర్.ఎస్.కె యూనిట్ లో నవధాన్య కిట్లు తయారు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి అవినాష్ తెలిపారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉప్పు ధాన్యాలు పెసలు మినుములు నూనె గింజలు ఆముదం నువ్వులు దుంప జాతి ముల్లంగి తీగ జాతి బీర చిక్కుడు ఆనప ఆకుకూరలు తోటకూర గోంగూర కాయగూరలు బెండ సుగంధ ద్రవ్యాలు ఆవాలు మెంతులు చిరుధాన్యాలు రాగి సామలు కొర్రలు ఊదలు . తెల్ల జొన్న మొక్కజొన్న 25 రకాలు నాలుగు కేజీలు కిట్లు 150 రూపాయలు చొప్పున అమ్మడు జరుగుతుందని పిఎండిఎస్ నవధాన్యాల వల్ల కలుగు లాభాలు వివిధ పంటల వేర్లు భూమిలోవైవిధ్య రకాల సూక్ష్మజీవులకు ఆశ్రయంకల్పించి పంటలకు ఉపయోగపడే నీతి సంతతిని అభివృద్ధి పరుస్తాయి తద్వారా ప్రధాన పంటకు కావలసిన స్థూల మరియు సూక్ష్మ పోషకాలను అందుబాటులోనికి తీసుకొచ్చి మొక్కల వేరు వ్యవస్థ గ్రహించేటట్టు చేస్తాయి నవధాన్య పంటలు పశువులకు పోషక విలువలతో కూడిన పచ్చి మేతగా ఉపయోగం పడతాయని నేల గుల్ల భారీ వాన పాములు వృద్ధి చెందుతాయి నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది పలు పంటలు సాగువలన అదనపు ఆదాయం కలుగుతుంది నేల కోతకి గురి కాదు జీవవైవిధ్యం పెరుగుతుంది నేలలో సేంద్రియ కర్బనం శాతం పెరుగుతుంది ప్రధాన పంటలో రసాయన ఎరువులు వినియోగం తగ్గుతుంది ప్రధాన పంటలు కలుపు తగ్గుతుంది ప్రధాన పంటలో చీడపీడలు తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుంది ప్రధాన పంటలో దిగుబడులు పెరుగుతాయి ప్రధాన పంట వాతావరణ వైపరీత్యాలకు తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుచ్చిమి ఆర్ ఎస్ కే ఇంచార్జ్ ప్రణీత్ . ఏపీ సీఎన్ అఫ్ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

# మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి



**కురుపాం ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:** గిరిజన గ్రామాల్లో మలేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు వైద్యాధికారులు,వైద్య సిబ్బందికి సూచించారు. కురుపాం మండలం మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గుమ్మ లో స్ప్రేయింగ్ ను జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు తో కలిసి శనివారం తనిఖీ .దోమల నివారణకు చేపడుతున్న ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ గ్రామాల్లో పూర్తి స్థాయిలో జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.స్ప్రేయింగ్ జరగబోయే గ్రామాలను సబ్ యూనిట్ అధికారులు ముందస్తుగా తెలియజేసి కచ్చితంగా నిర్వహించాలని, ఐఆర్ఎస్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటికి దోమల మందు పిచికారీ చేస్తున్న తీరును గమనించి కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.స్ప్రే చేసిన ఇళ్లకు మార్కింగ్ (ఎండార్స్మెంట్) పక్కాగా ఉండాలన్నారు. ఐఆర్ఎస్ కు వినియోగమవుతున్న ఏసిఎం5 మోతాదుపై సబ్ యూనిట్ అధికారులను ఆరా తీశారు.స్ప్రే చేస్తున్న సిబ్బంది మాస్క్,కళ్లజోళ్ళు,చేతి తొడుగులు తప్పక ధరించాలన్నారు. ఐఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ భాస్కరరావు గుమ్మలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.మందుల లభ్యత పరిశీలించి ప్రతీ రోజూ హెల్త్ వెల్నెస్ కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి . జగన్ మోహనరావు, పిహెచ్సీ వైద్యాధికారులు డా ఎం. బుద్ధేశ్వరరావు,డా పి.అభిలాష్,సిహెచ్ఓ పద్మ, సబ్ యూనిట్ అధికారి మోహనరావు హెల్త్ సూపర్వైజర్ భారతి, ఏ ఎన్ ఎం భాగ్య, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రుణాలకు బ్యాంకర్లు సహకరించడం లేదు



**రామభద్రపురం, మే 3, మేజర్ న్యూస్:** వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేయూతనందిస్తున్నప్పటికీ బ్యాంకర్లు సహకరించకపోవడం దారుణమని విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని బూసాయవలస గ్రామంలో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. మార్చి నెలలో ఈ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించినా ఇప్పటికీ లబ్దిదారులకు బ్యాంకుల నుంచి ఎటువంటి సమాచారం లేదని తెలిపారు. మండలంలో బీసీ, ఈబీసీ, వైశ్య, బ్రాహ్మణ, క్షే త్రియ వర్గాలకు 82 యూనిట్లకు గానూ 455 మంది దరఖాస్తు చేశారు. ఈ ఇంటర్వ్యూలలో ఎస్బీఐ, యూనియన్ బ్యాంకు, ఏపీజీవీబీ బ్యాకుల సిబ్బంది హాజరై దరఖాస్తులు స్వీకరిం చారు. వీరిలో 94 దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయం ద్వారా బ్యాంకులకు పంపించారు. బ్యాంకర్లు గ్రౌండింగ్ కు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని తెలిపారు. దీనిపై జిల్లా అధికారులు స్పందించి ఈ యూనిట్లు మంజూరైన వారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎంపీడీవో రత్నంను వివరణ కోరగా దరఖాసు లను బ్యాంకర్లకు పంపించామని తెలిపారు. ఈ సమావేశంలో రొంపల్లి ఎంపిటీసీ భవిరెడ్డి శంకరరావు కూడా పాల్గొన్నారు.

# నేటి నుంచి రావుపల్లిలో వారాలు పండుగ



**గరుగుబిల్లి, మే3, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లో ఆదివారం నుండి వారాలు పండుగను ఘనంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్నా మని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు. మూడు రోజులు పాటు నిర్వహిం చనున్న వారాలు పండుగ లో భాగంగా ఆదివారం సాయుంత్రం 4 గంటలకు మేళ తాళాలతో ఊరేగింపుగా తరలి వెళ్లి దేశతల్లి అమ్మవారికి మొక్కులు చెల్లించు కోవడం జరుగుతుందని సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు. అదే విధంగా 5వ తేదీన గ్రామంలోని పెద్ద వీధిలోని గుల్ల కుటుంబీకులు ఇంటిదగ్గర ఉంచిన అమ్మవారి ఘటముకు మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.అలాగే 6వ తేదీన ఉదయం మేళ తాళాలతో ఊరేగింపుగా శ్రీఘట్టాలమ్మ తల్లి ఆలయంకు తరలి వెళ్లి మొక్కులు చెల్లించు కోవడం జరుగుతుందని సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# రైతులకు నవ ధాన్యాలు కిట్లు పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, మే 3 మేజర్ న్యూస్:** జియ్యమ్మవలస మండలంలోని రైతులకు నవధాన్యాల కిట్లను ఎంపీపీ బొంగు సురేష్ శనివారం పంపిణీ చేశారు. బిత్తర పాడు,అల్లువాడ రైతు సేవా కేంద్రాలలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అల్లువాడ పంచాయతీ సర్పంచ్ బొంగు పరిశినాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ మాట్లాడుతూ, వర్షాలు అనుకూలంగా పడుతుండటం వలన రైతులు ఆధును మీద నవధాన్యాలు పూర్తి విస్తీర్ణంలో వేసుకొని భూమిని సారవంతం చేసుకుని ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించు కోవాలన్నారు. దీనివలన వినియోగదారులకు, ఉత్పత్తిదారులకు బహుళ ప్రయోజనం కలుగుతుందని, ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు నవధాన్యాలు వేసుకోవాలని కోరారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ రీజనల్ టెక్నికల్ అధికారి జి.హేమ సుందర్ మాట్లాడుతూ, రీజనల్ పరిధిలోని అన్ని జిల్లాలలో యుద్ధ ప్రాతిపదికన నవధాన్యాల కిట్లను పంపిణీ చేస్తున్నారని, కార్యకర్తలు ఒక బృహత కార్యక్రమంగా నిర్వహించడం జరుగుతుందని, రైతులు స్పందన కూడా బాగా ఉండటం శుభ పరిణామమని అన్నారు. భూమిని సారవంతం చేసుకోవడానికి ఏకైక మార్గం నవధాన్యాలు 20 నుంచి 30 రకాలు విత్తనాల మిశ్రమం వేయడం ఉత్తమమైన మార్గమని, ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల సూక్ష్మ ,స్థూల పోషకాలు సమృద్ధిగా లభించడం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు రైతులు సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలోని రైతులు రైతు సేవా కేంద్రాల్లోని సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.స్టేట్ రిసోర్స్ పర్సన్(ఎస్ ఆర్ పి )పి. దేవుళ్ళు మాట్లాడుతూ, వరి, ప్రత్తి వంటి పంటలు విస్తీర్ణం తగ్గించి, చిరుధాన్యాలు అయిన రాగులు, కొర్రలు ,సామలు, ఊదలు, ఆరికలు,జొన్నలు మొదలగు పంటలు వేసుకోవడం వలన ఖర్చులు తక్కువ దిగుబడులు ఎక్కువగా రావడం జరుగుతుందని, భూమి కూడా సారవంతం చెందడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం అవసరమైన అన్ని రకాల విటమిన్లు ఈ చిరుధాన్యాలలో లభించడం వలన ఆరోగ్యకరంగా ఉంటారని, మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నందున పంటలు పండించుకోవాలని, కుటుంబ ఆహార భద్రత సాధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారీ జ్యోత్స్న, వి ఏ ఏ ఎం. రమ్య ,ఎన్ ఎఫ్ ఎ జి. అన్నపూర్ణ ,మాస్టర్ ట్రైనర్ బి. శ్రీరామ్, సిబ్బంది ఏ.సూర్యనా, సిహెచ్. లక్ష్మణ, కే. రామకృష్ణ, బి .ధనుంజయ రావు రైతులు, ఏపీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించాలి



**గరుగుబిల్లి ,మే 3, మేజర్ న్యూస్:** రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు పండించాలని రీజినల్ టెక్నికల్ అధికారి జి హేమసుందర్ అన్నారు.మండల పరిధిలోని సంతోషపురం రైతు సేవా కేంద్రం వద్ద నవధాన్యాల కిట్లను రైతులకు పంపి ణీ చేశారు.ఈసందర్భంగా రీజనల్ టెక్నికల్ అధికారి మాట్లాడుతూ సకల జీవరాసులకు నిలయమైన భూమిని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని అందుకు విష రహిత పదార్థాలు వాడకుండా సహజ వనరులను ఉపయోగిం చుకుని ఆధునిక పద్ధతులను, మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు పంటలలో జోడించి తక్కువ పెట్టుబడి, తక్కువ విస్తీర్ణంలో, ఎక్కువ దిగుబడులు సాధించే దిశగా రైతులు అడుగులు ముందుకు వేయాలని కోరారు. ఎల్లప్పుడూ శాస్త్రవేత్తల ఆలోచించి తమ యొక్క క్షేత్రాలలో పంటలపై నూతన విధానాలను ఆచరించాలని అప్పుడు అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు.రైతు సేవా కేంద్రాల్లోని కిట్లను ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని భూమిని సారవంతం చెందడంతో పాటు ఆరోగ్యకరమైన పంటలు పండించుకోవాలని సూచిం చారు.స్టేట్ రిసోర్స్ పర్సన్ (ఎస్ ఆర్ పి)పి దేవుళ్ళు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో ఉండేటట్లు ప్రతి కార్యకర్త ప్రతి రైతు పరస్పర అవగాహనతో ముందుకు నడవాలన్నారు. ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పప్పు దినుసులు, చిరుధాన్యాలు వాణిజ్య పంటలు మొదలగునవి వేసుకోవడం వలన పురుగులు తెగు ళ్లు తట్టుకునే శక్తి కలిగి ఉంటాయన్నారు.ఆరోగ్యానికి కావలసిన అన్ని రకాల విటమిన్లు ఉండడం వలన మంచి డిమాండ్ ఉంటుందని ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతు లు పాటించి పంట మార్పిడి విధానం తప్పనిసరిగా పాటించాలని వివరించారు.మండల వ్యవసాయ అధికారి రేగిడి విజయభారతి మాట్లాడుతూ మండలంలోని రైతు సేవ కేంద్రాల లోని నవధాన్యాలకిట్లను సిద్ధం చేయడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కుని పెట్టుబడులు తగ్గించుకుని దిగుబడులు పెంచుకోవాలని తెలి యజేశారు.ఈకార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, మండల ఇన్చార్జి వి పోలినాయుడు ,డి వెంకటనాయుడు, రైతులు గాడి సూర్యనాయుడు,గాడి లక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యసాయి పఠం నుంచి ధారగా విభూది



**లక్కవరపుకోట, మే 3, మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండలం లోని చందులూరు గ్రామం లో గల శ్రీ సత్య సాయి మందిరం లోని సత్యసాయి పఠం నుంచి శనివారం ఉదయం నుంచి విభూది ధారగా పడుతూనే వుంది దీనిని సాయి భక్తులు సత్య సాయి మహిమగా పేర్కొంటున్నారు ఈ మహిమను చుసేందుకు సాయి భక్తులు తరలి వచ్చారు

# వేసవి విజ్ఞాన తరగతులకు అనూహ్య స్పందన



**రామభద్రపురం, మే 3 మేజర్ న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు కొనసాగుతున్నట్టు గ్రంథాలయాధికారి సత్యవాణి తెలిపారు. వీటిలో భాగంగా శనివారం విద్యార్థినీ, విద్యార్థు లకు పుస్తక పఠనం చేయడం నేర్పించినట్టు తెలిపారు. అలాగే విద్యార్థినిలకు నృత్య పోటీలు, మానసిక ఉల్లాసాన్ని పెంచే కేరమ్స్, లూడో, వైకుంఠపాళీ వంటి ఆటలు ఆడించినట్టు ఆమె తెలిపారు. విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. మరింత వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అగ్ని బాధితురాలికి సాయం అందజేత



కొత్తూరు మే 03(మేజర్ న్యూస్) కొత్తూరు కొత్తపేట కు చెందిన అగ్ని ప్రమాద భాధితురాలు కోగాన పద్మావతికి గోగుల చిట్టిబాబు సాయం చేసిన బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరకులను మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు అందజేశారు. ప్రమాదంలో సర్వస్వంను కోల్పోయిన కోగానా పద్మావతి కి గోగుల చిట్టిబాబు ఆర్ధిక సహాయం తో కొనుగోలు రెండు బియ్యం పేకెట్లు కూరగాయలు, నిత్యావసర వస్తువులను తులసీ వర ప్రసాదరావు అంద జేశారు. సంఘటనా స్థలానికి వెళ్లి ప్రమాద వివరాలు అడిగి తెలుసు కొన్నారు. జరిగిన నష్టానికి ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం నుండి సహాయం అందేలా కృషి చేస్తానని మండల పరిషత్ నేత ప్రసాదరావు హామీ ఇచ్చారు. ఆయన వెంట గోగుల చిట్టిబాబు మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు (తాతబాబు) తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపురంలో కిల్లి అప్పలనాయుడు మెమోరియల్ టోర్నమెంట్

**-పోటీలకు ఏర్పాటు చేస్తున్న పురుషోత్తపురం ఆర్గనైజేషన్**



సరుబుజ్జిలి, మే 3, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిల్లి అప్పలనాయుడు మెమోరియల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పురుషోత్తపురం క్రికెట్ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను మే 8వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25000, రెండవ బహుమతి 15000, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్, మేన్ ఆఫ్ ది సిరీస్ ఉంటాయని వివరించారు. క్రికెట్ పోటీలో పాల్గొనవలసిన జట్లు ఎంట్రీ ఫీజు రూ. 1000 చెల్లించాలని సూచించారు. పోటీల్లో పాల్గొనవలసిన జట్లు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9014184634, 9573896564 నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

## కొత్తూరు యస్ సి కాలనీకి సిసి రోడ్డు



కొత్తూరు మే 03(మేజర్ న్యూస్) కొత్తూరు పంచాయతీ పరిది నేతాజీ నగర్ కాలనీ లో సిసి రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు చర్యలు చేపట్టారు. యస్ సి వీధి వాసులు విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మాణానికి ప్రోక్లీనర్ తో జంగిల్ క్లీరెన్స్ పనులు చేపట్టారు. ఈ పనులు ప్రారంభానికి సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణ రావు, తాజా మాజీ యంపిటిసి ప్రతినిధులు టోంపల తిరుపతి రావు, లోతుగెడ్డ జనార్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత రంగ కార్మికులకు అవసరమగు చట్టాల పై అవగాహన సదస్సు

శ్రీకాకుళం, మే 03, మేజర్ న్యూస్:జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వారి సూచనల మేరకు ఎం శ్రీధర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, %ఖీూజ% కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు స్థానిక న్యాయ సేవా సదన్ నందు అసంఘటిత రంగ కార్మికులకు అవసరమగు చట్టాలను వివరిస్తూ వారికి న్యాయ సేవలు పట్ల అవగాహన కల్పిస్తూ వారికి గల ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి వివరించారు.అలాగే స్థానిక అంపోలు గల జిల్లా కారాగారం ను సందర్శించారు. జైలు పరిసర ప్రాంతాలను సందర్శించి అచట గల వైద్య సదుపాయాలను గురించి ఆరోగ్య సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కారాగారంలో గల ముద్దాయి లతో ముచ్చటించి ప్రభుత్వ న్యాయవాదులను నియమించడం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముందంజలో పనిచేస్తుందని ఎవరికైనా న్యాయవాదిని




నియమించుకునే స్తోమత లేని వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో భాగంగా జి ఇందిరా ప్రసాద్ న్యాయవాది, అజయ్ కార్తికేయ లేబర్ కమిషనర్, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు.

## కల్వర్టు మరమ్మతులు చేయరూ




మెలియాపుట్టి.... మే 3. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండలంలోని పర్లాకిమిడి-పలాస రహదారిలో మెలియాపుట్టి మహేంద్రతనయ వంతెన సమీపంలో ఉన్న కల్వర్టు గత కొంత కాలం నుండి కోతకు గురవుతున్నది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అన్న భయంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఆంధ్ర ఒరిస్సా మధ్య రాకపోకలు కొనసాగించేందుకు ఇదే ప్రధానమైన రహదారి. కనీసం హెచ్చరిక బోర్డు కూడా లేకపోవడంతో ఏ నిమిషం ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డు పై పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు ఈ రహదారి గుండా ప్రయాణం చేస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టును మరమ్మతులు పనులు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## మీనాక్షి ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం




శ్రీకాకుళం, మే 03, మేజర్ న్యూస్:

నగరంలోని మీనాక్షి ఆసుపత్రిలో అరుదైన మరియు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ గొండు గంగాధర్ రావు విజయవంతంగా నిర్వహించారు. యువకుడు స్నేహితులతో సరదాగా బాణాసంచ స్టీల్ గ్లాస్లో పెట్టి పేల్చగా, స్టీల్ గ్లాస్ ముక్క ఒకటి అతడి పొట్ట భాగం లో కోసుకుందని, మొదట సమీపంలో ని క్లినిక్ లో కుట్టులు వేసుకున్నాడు, కాని కడుపునొప్పి, కడుపు పొంగు ఎక్కువ అవ్వటం తో యువకుడు అదే రోజు మీనాక్షి ఆసుపత్రిని సంప్రదించాడు. టెస్టులు చేయగా పెద్ద ప్రేగులో మెటల్ ఆబ్జెక్ట్ (స్టీల్ గ్లాస్ ముక్క) ఉన్నట్టు గుర్తించబడింది. వెంటనే ఎమర్జెన్సీ సర్జరీ చేపట్టగా, స్టీల్ గ్లాస్ ముక్క పెద్ద ప్రేగుని అనేక చోట్ల చీల్చి సుమారు 3.5 లీటర్ల రక్తస్రావంకు కారణమైనట్టు తేలింది. తక్షణమే స్టీల్ గ్లాస్ ముక్కను తొలగించడంతో పాటు,సమయానికి ఎమర్జెన్సీ సర్జరీ చేయటం వల్ల ప్రాణాలు కాపాడగలిగాము. అలాగే ప్రేగు ని తొలగించకుండా సంరక్షించడం వలన ( ఆర్గాన్ ప్రీజర్వింగ్ సర్జరీ) అతడికి భవిష్యత్తులోఎటువంటి దీర్ఘకాలిక సమస్యలు ఉండవు ఈ ఆపరేషన కు మత్తుడాక్టర్ , డాక్టర్ ప్రసాద్ , మీనాక్షి హాస్పిటల్ నర్సింగ్ మరియు ఇతర సిబ్బంది ఎంతో సహకారం అందించారు.

## దేశం నేత ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



కొత్తూరు మే 03(మేజర్ న్యూస్ ) కొత్తూరు మండలం మెట్టూరు సెంటర్ లో దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకర రావు ఆధ్వర్యంలో రాగోలు జేమ్స్ వైద్య కళాశాల వైద్యుల నేతృత్వం లో శనివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. క్యాంపు ని దేశం నేత గేదెల ధర్మారావు ప్రారంభోత్సవం చేశారు.జేమ్స్ కళాశాల డాక్టర్లు జాన్సీ డాక్టర్ సాద్విక్ కులు 175మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.కొంత మందికి రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత రోగులకు ఉచితం గా మందులు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలలో రోగ నిర్ధారణ అయిన వారికి చికిత్స కోసం రాగోలు జేమ్స్ ఆసుపత్రికి రావాలని డాక్టర్లు సూచించారు. ఈ ప్రాంతంలో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వలన పేదలకు వైద్యం అందుబాటు లోనికి వచ్చి నాట్లైందని అన్నారు. వైద్య శిబిరంలో న్యూమరాలాజీ డాక్టర్ చిరంజీవరావు,లాబ్ టెక్నీషియన్ బాలకృష్ణ, స్వాతి(ఇ జి సి ) రాధ,గణపతి, అన్నెపు పాండు రంగనాదం, బర్రె మహేష్,అరుబోలు దశథరావు,ఆర్ యం పి లు పేడాడ కూర్మినాయుడు,మానాపురం శ్రీనివాసరావు శిబిరాన్ని పర్యవేక్షించారు.

## చింతపల్లి రెసిడెన్షియల్ ఐటిఐ లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి.**



చింతపల్లి మే 3 మేజర్ న్యూస్ :- చింతపల్లి సమీపంలోని పెంటపాడులో నిర్వహించ బడుతున్న ప్రభుత్వ ఆర్ ఐటిఐ లో మొదటి విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ మేరకు పెంటపాడు లోని ప్రభుత్వ నివాసా నుబంధ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఆర్ ఐటిఐ) నందు ఎలక్ట్రీషియన్ -40 సీట్లు, మెకానిక్ మోటార్ వెహికల్ -24 సీట్లు, ఫిట్టర్ -20, వెల్డర్ -40, ప్లంబర్ -24, వుడ్ వర్క్ టెక్నీషియన్ -24, స్టెనోగ్రాఫర్ -24 సీట్లు ఉన్నాయని ఆయన తెలిపారు . ఆసక్తి గల అభ్యర్థులు నందు మే 24 లోపల దరఖాస్తులు చేసుకోవా లన్నారు. దరఖాస్తు చేసిన వారు ఎదైనా సమీప ప్రభుత్వ ఐటిఐ లలో, పని దినాలలో ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకొని వెళ్ళి, మే 26 వ తేదీ లోపల వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు, కౌన్సెలింగ్ జూన్ మొదటివారం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్ లను 9866108607, 9494377833 సంప్రదించా లని ఆయన కోరారు..

## .కొమ్మంగి లో ఉపాధి హామీ పనులు పరిశీలన.



చింతపల్లి మే 3 మేజర్ న్యూస్ :- మండలం లోని కొమ్మంగి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగిందని చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాసరావు తెలిపారు. చింతపల్లి మండలం .కొమ్మంగి పంచాయతీ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనులను,అలాగే ఫారం పౌండ్స్ పనులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ క్రమంలో సిబ్బంది నుండి పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు అలాగే మాస్టర్ వెరిఫికేషన్ కూడా చేయడం జరిగిందన్నారు ఇందులో భాగంగా గతంలో జరిగిన పనులను కూడా పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### శాఖ గ్రంథాలయంలో

## విద్యార్థులకు పరుగు పందెం పోటీలు..




డుంబ్రిగుడ, మే3,మేజర్ న్యూస్:-మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయం శాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల కోసం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఈ పోటీల్లో విద్యార్థులు వారి వారి యొక్క ప్రతిభను కనబరుచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థులు వారి విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలంటే ప్రతి ఒక్కరు గ్రంథాలయానికి ఆశ్రయించాలని ఆమె చెప్పారు. ఈ ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సుబ్బారావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్‌గా

## డాక్టర్ వాసవి నియామకం.



చింతపల్లి మే 3 మేజర్ న్యూస్:- చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి లో స్త్రీ ,వైద్య నిపుణురాలు గా (గైనకాలజిస్ట్) డాక్టర్ సబ్బవరపు వాసవి నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఉన్నతాధికారులు, చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి లో గైనకాలజిస్ట్ గా నియమించటం తో ఆమె శని వారం జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు మన్యప్రాంత గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, తద్వారా మన్య ప్రాంతంలో డోలీ మోతలు లేని, గర్భిణీలు, బాలింతలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడుదాం

### రెండవ రోజు రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ విజయ వంతం

### వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్.

### దండకారణ్య విమోచన సమితి సభ్యుడు శేఖర్.



చింతపల్లి, మే 3 మేజర్ న్యూస్:- రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన చట్టాలు, హక్కుల సాధన కోసం, మన్య ప్రాంతాల్లో శత శాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకు కేటాయించాలి అనే నినాదంతో ప్రత్యేక గిరిజన డిఎస్సీ నోటిఫికేషన్ల విడుదల చేయాలంటూ తలపెట్టిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ రెండవరోజైన శనివారం విజయవంతమైంది. దండకారణ్య విమోచన సమితి (కేంద్ర కమిటీ) పిలుపుమేరకు డిఎల్ఓ రాష్ట్ర సమితి నాయకులు ఆధ్వర్యం లో, వివిధ గిరిజన సంఘాలు, చెందిన నాయకులు గిరిజనులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు శనివారం ఉదయం ముఖ్య కూడళ్ళలో చేరికొని వాహనాల రాకపోకలను నిలువరించడమే గాక, గ్రామంలోనీ దుకాణాలను తెరవ నీయకుండా చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. అలాగే స్థానిక పెట్రోల్ బంక్ వద్ద చేసిన ఆందోళన కార్యక్రమాలతో శుక్ర, శనివారాలలో తలపెట్టిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ 2 వ రోజు ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు స్థానిక సీఐ ఎం వినోద్ బాబు ఆధ్వర్యంలో ఎస్సైలు వెంకటేశ్వరరావు, వెంకట రమణ లు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. బంద్ నేపథ్యంలో వైకాపా ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెల్లీ సుధాకర్, దండకారణ్య విమోచన సమితి నాయకులు కుడుముల శేఖర్ లు మాట్లాడారు. రాజ్యాంగం ద్వారా గిరిజనులకు సంక్రమించిన జి ఓ నెంబర్ 3 నీ రద్దు చేయడం ద్వారా గిరిజనులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో మెగా డీ ఎస్సీ ను ప్రకటిస్తే, డీఎస్సీ పై అసత్యం ప్రకటనలు చేసిన చంద్రబాబు నాయుడు అరకు వేదికగా జీవో నెంబర్ 3 కి ప్రత్యామ్నాయంగా మరో జీవోను తీసుకు వచ్చి గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, అందుకు విరుద్ధంగా మెగా డీఎస్సీ ని ప్రకటించి గిరిజనులకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రత్యేక గిరిజన డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తే శతశాతం ఉద్యోగాలు గిరిజనులకు కేటాయించవలసి వస్తుందని, భావించిన కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. జీ వో నెంబర్ 3 పునరుద్ధరణ, ప్రత్యామ్నాయ జీవో ద్వారా ప్రత్యేక గిరిజన డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలనే నినాదాలతో శుక్ర, శనివారాలలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ లో పాల్గొన్న గిరిజనులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీపీలు కవడం మచ్చమ్మ, వంతల బాబురావు, మహిళా నాయకురాళ్లు కాగి వెంకయ్యమ్మ, కవడం కాసులమ్మ, సేవా చంద్రకళ, కాసులమ్మ, కూడా సత్యవతి. కోడా ఆనంద్, భాగ్య, మోహిని, దారాలమ్మ, రామకృష్ణ, రీమల కృష్ణంరాజు. అధిక సంఖ్యలో ఆందోళనకారులు పాల్గొన్నారు...

# ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఎమ్మెల్యే డిమాండ్



### అరకులోయలో రెండో రోజు బంద్ సంపూర్ణం

అరకులోయ, మే 3, మేజర్ న్యూస్:తమ డిమాండ్ల సాధన కోసం ఆదివాసులు రెండో రోజు శనివారం చేపట్టిన బంద్ సక్సెస్ అయ్యింది. పలు రాజకీయ పార్టీల మద్దతుతో ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ, ఆదివాసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ రెండు రోజులపాటు సంపూర్ణంగా సాగింది. తొలి రోజు మాదిరిగానే రెండో రోజు కూడా పర్యాటక సందర్శిత ప్రాంతాలు,వాణిజ్య సముదాయాలు మూత పడగా,ఆర్టీసీ బస్సులు,ప్రైవేటు వాహనాలు మాత్రం యధావిధిగా నడిచాయి. ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ ప్రతినిధులు, గిరిజన నిరుద్యోగులు, ఆదివాసీ ప్రజా సంఘాల కార్యనిర్వాహకులు స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం, జాతీయ కాంగ్రెస్ పార్టీ గిరిజన మహిళా సీనియర్ నాయకురాలు పాచిపెంట. శాంతకుమారి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఎం నేతలు,సిఐటియు ప్రతినిధులు వేకువజామునే రోడ్డెక్కి బంద్ చేయించారు. వాహనాల రాకపోకలను అడ్డుకొని దుకాణాలను మూయించి వేశారు. ప్రధాన రహదారి వద్ద బైఠాయించి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బంద్ సందర్భంగా ఇబ్బందులకు గురైన పర్యాటకులు,ప్రయాణికులు ఆందోళనకారులతో వాగ్వాదానికి దిగారు. వాదోపవాదాలు జరిగిన తరువాత కూడా ఆదివాసులు ప్రయాణికులు,పర్యాటకుల వాహనాలకు అనుమతి ఇవ్వకపోవడంతో వారంతా గంటల తరబడి నిరీక్షించక తప్పలేదు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజనులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే వచ్చేలా చూసే బాధ్యత నాదంటూ ముఖ్యమంత్రి పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం జీవో3 కు ప్రత్యామ్నాయంగా మరో జీవో విడుదల చేసి స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు అరకులోయ పట్టణంలో ఎమ్మెల్యే నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెట్రోల్ బంకు వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది.

# శాఖా గ్రంధాలయంలో పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ పై అవగాహన..

### . పిల్లలను ఆకట్టుకుంటున్న వేసవి శిక్షణ శిబిరాలు..

.. నర్సీపట్నం మే 3 మేజర్ న్యూస్: శాఖా గ్రంధాలయం, నర్సీపట్నం నందు వేసవి శిక్షణ శిబిరం పిల్లలతో ఆటపాటలతో సాగింది .గ్రంధాలయధికారిణి . దమయంతి ఆధ్వర్యంలో కొంతసేపు కదలు చదివించి ఒక నీతి కథలను వరించారు.. డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ లో భాగంగా పదాలు ఎన్నిరకాలు, వాటిని ఎలావుపయోగించాలో వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు బొమ్మలకు ఏ విధంగా రంగులు వేయాలో వేసి చూపించారు, పిల్లలచేత వేయించారు. పిల్లలందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. వేసవి శిక్షణ శిబిరానికి 40 మంది పిల్లలు పాల్గొన్నారు



# లబ్ధిదారుల ఇంట పింఛన్ల పండుగ

### రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్

ఆమదాలవలస, మే 3, మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి నెలా ఉదయాన్నే ప్రతీ ఇంట పింఛన్ల పండగ నెలకొంటోందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస టిడిపి కార్యాలయంలో నూతనముగా మంజూరైన పింఛన్ల పంపిణీ శనివారం పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఫించన్లు ఎప్పుడూ వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని చెప్పారు. ప్రతి నెల అందించే పింఛన్ అనివార్య కారణాల వలన లబ్ధిదారులు తీసుకోకుంటే మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే



వెసులబాటును ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, టిడిపి సీనియర్ నాయకులు తాండ్ర హరి, జోగి చంద్రశేఖర్,గోండు రమణమూర్తి, లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## చెట్టును ఢీకొని గిరిజనుడు మృతి.



డుంబ్రిగుడ, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్:- పెద్దమ్మ, అన్నయ్యల బాగో క్షేమాలు తెలుసుకునేందుకు స్వగ్రామం నుంచి బయలు దేరి తిరుగు ప్రయాణంలో చెట్టును ఢీకొని తుప్పల్లో దూసుకుపోయి విగాత జీవిగా మారి మృత్యువడిలో చేరుకున్న విషాదకర సంఘటన. దీనికి సంబంధించి స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపిన వివరాలు. ఈనెల 2న లోగిలి గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే గిరిజనుడు తప్పిపోయారని బాధిత కుటుంబీకులు ఫిర్యాదు చేశారన్నారు. దర్యాప్తులో భాగంగా శనివారం ఉదయం నుంచి బాధిత గిరిజనుడి సెల్ఫోన్ ఆధారంగా లోకేషన్ ఆన్ చేయగా కురిడిలోని రైల్వే ట్రాక్ సమీపంలోని తుప్పల్లో కనిపెట్టడం జరిగిందని చెప్పారు. సిబ్బందితో చేరుకుని పరిశీలించగా తలకు గాయామై దుర్గంధంతో మృతదేహం పడి ఉందన్నారు. పక్కనే బాధితుడి బైకును గమనించి స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించామన్నారు. గసభ పంచాయతీ లోగిలి గ్రామానికి చెందిన కొర్రా నాగేశ్వరరావు(38) అనే గిరిజనుడు వాళ్ల పెద్దమ్మ గ్రామం పంతలచింతకు ఈనెల 1న బైకుతో బయలు దేరి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి చేరుకునేందుకు అదే రోజు రాత్రి బయలు దేరినట్లు నిర్ధారించామని అన్నారు. మార్గ మధ్యలోని అరకు- పాడేరు ప్రధాన రహదారిలోని చెట్టును బలంగా ఢీ కొని రైల్వే ట్రాక్ తుప్పల్లో అదుపు తప్పి పడిపోయి తలకు తీవ్ర గాయం కావడంతో మృతి .చెందారన్నారు. మృతుడికి వివాహమై 20 ఏళు అవుతుందని పిల్లలు లేరు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు

## కించుమండలో అర్ధ నగ్న ప్రదర్శన.



డుంబ్రిగుడ, ఏప్రిల్ 3 మేజర్ న్యూస్:-

జీవో నెంబర్ 3 పునరుద్ధరించి, స్పెషల్ డిఎస్ స్ భర్తీ చేయాలని కోరుతూ అఖిలపక్షం పిలుపునిచ్చిన రాష్ట్ర మన్యం బంద్ మండలంలో రెండవ రోజు కూడా జరిగింది. ఈ సందర్భంగా శనివారం కించుమండలో సోమవారం సోమవారం గిరిజనులు ,నిరుద్యోగ యువత రోడ్డుపై బైఠాయించి అర్ధ నగ్న ప్రదర్శన చేశారు. అరకు వారపుసంత, కించుమండలో దుకాణాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో గిరిజనులు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ ని పరామర్శించిన నియోజక వర్గ ఇన్ చార్జి



కొత్తూరు మే 03(మేజర్ న్యూస్) సీనియర్ జర్నలిస్ట్ కే వి రమణ మూర్తి ని పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజక వర్గం దేశం పార్టీ ఇంచార్జ్ పడాల బూదేవి శనివారం పరామర్శించారు. రమణమూర్తి సతీమణి రాధాదేవి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. రమణ మూర్తి తో ఆమెకు గల పరిచయం వల్ల విషయం తెలిసిన తర్వాత భామిని మండలం బిల్లుమడ వెళ్లి పరామర్శించారు. అనారోగ్య కారణాలని అడిగి తెలుసు కొన్నారు. ఆమె వెంట మాజీ యం పి టి సి వై శ్రీనివాసరావు,నీటి సంఘం అధ్యక్షులు రాంబాబు, బూస గణపతి రావు,ఉన్నారు.

## కేంద్ర మంత్రిని సన్మానించిన నాయకులు



టెక్కలి: ఏప్రియల్ 03:మేజర్ న్యూస్

టెక్కలి నియోజవర్గ దండుగోపాలపురం గ్రామానికి చెందిన నాయకులు ప్రగడ విశ్వేశ్వరరావు మరియు లబ్బ.శ్రీనివాస్ గౌడ్ విజయవాడ లో కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కలిసి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పేరు పేరు న పిలిచి , యోగ క్షేమాలు అడిగి ,ఆలింగనం చేసుకున్నారు. గ్రామం లో ఉన్న పెండింగ్ పనులు కోసం, గ్రామాభివృద్ధి లో బాగంగా పలు కార్యక్రమాల కోసం కేంద్ర మంత్రి ని కోరడం జరిగింది. దానికోసం వీలు చూసుకుని నిధులు విడుదల చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది. పై హామీ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతిష్టాత్మక "విశ్వదాత"
# అవార్డుకు గంట్ల ఎంపిక

### ఎలకుర్రులో ఈ నెల 8న ప్రధానం



విశాఖపట్నం, మే 3 మేజర్ న్యూస్:-ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, మహాత్మాగాంధీకి అత్యంత ప్రీతి పాత్రులు, అమృతాం జనం, ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు దేశోద్ధారక, విశ్వదాత బిరుదాంకితులు కి శే. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు పేరిట ఆయన జన్మస్థలం కృష్ణా జిల్లా పామర్రు మండలం ఎలకుర్రు లోని"విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ "ప్రతి ఏటా ప్రధానం చేసే "విశ్వదాత " అవార్డుని ఈ ఏడాది జర్నలిజం, సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలందించిన విశాఖకు చెందిన సీనియర్ పాత్రికేయుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఎంపికయ్యారు.ఇందుకు సంబందించిన వివరాలు శనివారం వారి కుటుంబ సభ్యులు తెలియచేసారు.కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్రపత్రికను స్థాపించి స్వాతంత్ర్య పోరాటంలో అక్షరాయుధాలు అందించారు.దివ్యమైన ఔషదం అమృతాంజనం ఆయన సృష్టి. శ్యామలా ప్రాథమికోన్నత పాఠశాలను శతాబ్దంకి పూర్వమే స్థాపించి కులమత భేదాలకు తావులేకుండా అన్ని వర్గాలకు, కులాలకు ఉచిత విద్య అందించారు. ఈ పాఠశాలను మహాత్మా గాంధీ మూడుసార్లు సందర్శించారు. ఈ సమయంలోనే ఆయనకు విశ్వదాత అనే బిరుదుతో గాంధీజీ గౌరవించారు.కళాకారుడుగా కూడా ప్రసిద్ధి చెందిన ఆయనకు అన్ని రంగాల్లో నాగేశ్వరరావు పంతులుగారికి ప్రవేశం ఉన్నందునే విద్య, వైద్య, కళా, జర్నలిజం రంగాలలో విశిష్ట సేవలు అందచెసిన ప్రముఖులను విశ్వదాత బిరుదుతో ప్రతియేటా బహుకరించే విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ ప్రకృతి అలారారే అయన స్వగ్రామం పదహారణాల పల్లెటూరు ఎలకుర్రులో ఈ నెల 8వ తేదీ సాయంత్రం జరిగే ప్రధానోత్సవ కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబుకు ఈ పురస్కారాన్ని అతిథులు చేతులు మీదుగా అందచేయటం జరుగుతుందని ఫౌండేషన్ కార్యదర్శి, నాగేశ్వర రావు పంతులు గారి మనుమడు కాశీనాధుని నాగేశ్వరరావు శనివారం తెలిపారు.ఇప్పటికే ఈ అవార్డు ప్రముఖ సినీ దర్శకులు కె.విశ్వనాథ్ లాంటి ప్రముఖులెందరికో ప్రధానము చేసినట్లు నాగేశ్వర రావు తెలిపారు... ఇటువంటి అవార్డు తనకు దక్కడము పట్ల గంట్ల శ్రీను బాబు సంతోషం వ్యక్తము చేసారు.. ఇప్పటి వరకు మూడు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు లు,, ఎన్నో జాతీయ, ఇతర పురస్కారంలు స్వీకరించినప్ప టికీ ప్రముఖ కాశీ నాధుని నాగేశ్వరరావు పంతులు అవార్డు రావడం చాలా పూర్వ జన్మ సుకృముగా భావిస్తున్నట్లు శ్రీను బాబు పేర్కొన్నారు.. ప్రతిస్టాత్మక అవార్డు కు ఎంపిక కావడం పట్ల సీనియర్ జర్నలిస్ట్ లు వివిధ జర్నలిస్ట్ సంఘాలు హర్షము వ్యక్తము చేసారు.

## దివిస్ పార్క్‌ను శుభ్రపరిచిన జీవీఎంసీ



భీమునిపట్నం, మే 03, మేజర్ న్యూస్: భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుగారి పర్యటనలో భాగంగా 2వ వార్డు సంగివలస వద్ద దివీస్ పార్కును సందర్శించినప్పుడు అక్కడ ఉన్న చెరువులో చేపలు వేసవి తాపానికి ఆక్సిజన్ అందక చనిపోవడం వల్ల పైకి తేలి దుర్వాసన రావడం గురించి తెలిసి వెంటనే సదరు చెరువును శుభ్రపరచ వలసిందిగా ఎమ్మెల్యే జీవీఎంసీ అధికారులును ఆదేశించడం జరిగింది. వెంటనే స్పందించిన జీవీఎంసీ అధికారులు సిబ్బంది ద్వారా చెరువులో చనిపోయి తేలిన చేపలను మరియు చెత్తను తొలగించి అక్కడ పరిసరాలను శుభ్రపరచడం జరిగిందని జోనల్ కమీషనర్ అయ్యప్ప నాయుడు తెలిపారు.

## మామిడిపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



దేవరాపల్లి, మే 3, ( మేజర్ న్యూస్ ) : స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్రలో కార్యక్రమంలో భాగంగా శనివారం మామిడిపల్లి గ్రామ పంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ మంజుల వాణి గ్రామ పెద్దలతో సమావేశము అయ్యారు. ఈ సమావేశంలో ఫ్రీ ఫోర్ సర్వే చేయడం గురించి వివరించారు. వారిలో వెనుకబడిన వారిని కూడా గ్రామ పెద్దలు దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. వెటర్నరీ హాస్పిటల్ వద్ద చుట్టూ జంగిల్స్, చెత్తాచెదారం ఉండటం గమనించిన ఎంపీడీవో సువర్ణ రాజు అక్కడ సిబ్బందితో శుభ్రపరిచారు. అలాగే డ్రైనేజీలను కూడా పరిశీలించారు. రేషన్ డీలర్ను ఈకేవైసీ ఈ గ్రామంలో ఎంత వరకు పూర్తి చేశారని రేషన్ డీలర్ ని అడిగి తెలుసుకున్నారు. మిగతా వారిని కూడా త్వరగా పూర్తి చేయాలని వారు ఆదేశించారు. వారి వెంట జెడ్పిటిసి కర్రీ సత్యం, సర్పంచ్ కర్రీ సూరి నాయుడు , ఎంపీటీసీ పంచాద సింహాచలం నాయుడు , ఆర్ బ్ల్యూ ఎస్ ఏ ఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ తేజ, ఇన్చార్జి ఈవో పి ఆర్ డి అప్పారావు, వెటర్నరీ డాక్టర్ భాగ్య , స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, ఎం ఆర్ సి పైడిరాజు, పంచాయతీ కార్యదర్శి శివ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## టెన్త్, ఇంటర్లో ప్రతిభ చూపిన విద్యార్థినీలను అభినందించిన కలెక్టర్



రావికమతం మే 3 మేజర్ న్యూస్ : గర్నికం కస్తూర్బాగాంధీ విద్యాలయంలోఈ ఏడాది టెన్త్, ఇంటర్ మీడియట్ లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థినిలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అభినందించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గర్నికం కేజీబీవీలో చదివి ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో 568 మార్కులు తెచ్చుకున్న వర్షిత లాస్య,567 మార్కులు సాధించిన ఇందు శ్రీ, ఇంటర్మీడియట్ లో 969 మార్కులు తో ప్రతిభ చూపిన టి అశ్విని లను జిల్లా కలెక్టర్ అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరంలో కేజీబీవీ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచే విధంగా శిక్షణ ఇవ్వాలని స్పెషల్ ఆఫీసర్ భానుకు సూచించారు..

## ఉపాధి హామీ కూలీలకు చీరల పంపిణీ



మునగపాక మే 4 మేజర్ న్యూస్ సంఘ సేవకుడు, గ్రామానికి ఉపయోగపడే వ్యక్తి, అందరివాడు,కూటమి నాయకుడు, కోయిలాడ దశావతారం,35 వ ,పెళ్లిరోజు పురస్కరించుకొని ఉపాధి హామీ కూలీలకు ( మహిళలు) కి 350 చీరలు పంపిణీ చేశారు గ్రామంలో నిర్మిస్తున్న గౌరీ పరమేశ్వర ఆలయ నిర్మాణానికి దశావతారం దంపతులు 60,000/ రూపాయలు విరాళంగా అందజేశారు, మండలం కూటమి నాయకులు దొడ్డి శీను,టెక్కలి పరశురాం,ఆడారి సత్యనారాయణ,ఆడారిశ్రీకాంత్ మరియు వాడ్రాపల్లి కూటమి నాయకులు కాంగ్రేగులసూక అప్పారావు, సూరిశెట్టి శివాజీ, కొయిలాడ రాంబాబు,ఆడారి బాలాజీ, మళ్ల సంజీవ్, మళ్ల శంకర్రావు,కోయిలాడతేజ, కోయిలాడ రాంబాబు, మళ్ల శేషు గౌరీ యూత్ సభ్యులు మరియు జనసేన టిడిపి పార్టీ కార్యకర్తలు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## అరకు పార్లమెంట్ పరిశీలకునుగా బొడ్డేడ ప్రసాద్



మునగపాక మే 4 మేజర్ న్యూస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకులుగా బొడ్డేడ ప్రసాద్ నియమితులైన సందర్భంగా శనివారం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు , ప్రజా ప్రతినిధులు ప్రసాదను గజమాలతో సత్కరించారు, ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని అప్పగించినందున వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుని వలె పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, సర్పంచులు దాసరి అప్పారావు, దిమ్మల అప్పారావు, కాండ్రేగుల సుకరాజు,బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగ అప్పలనాయుడు, సుందరపు తాతాజీ, దొడ్డి వరాహ,దొడ్డి బుజ్జి, కర్రీ పెద్దబ్బాయి,ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, మొల్లేటి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు, నాయకులు పెతంశెట్టి రామజోగు నాయుడు,పిట్ట మంగారెడ్డి, గుంట్ల అప్పారావు, చీర రవణమ్మ, మళ్ల కొనుమ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## బొడ్డేడని పరామర్శించిన ఎమ్మెల్యే సుందరపు



మునగపాక మే 4 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక గ్రామ ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు ఇటీవలే చిన్న యాక్సిడెంట్ అయి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు, శనివారం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు టెక్కలి పరుశురాం, దొడ్డి శ్రీనివాసరావు, మళ్ల కాశేశ్వరరావు, మొల్లేటి సత్యనారాయణ, దాడి ముసలి నాయుడు, సూరిశెట్టి అప్పలనాయుడు, వీర మహిళ కుర్రు సరోజినీ, రంగాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ సెకండ్ ఇయర్ లో 8 సీట్లు ఖాళీ కేజీబీవి ఎస్ఓ భాను



రావికమతం మే 3 మేజర్ న్యూస్: మండలంలో గర్నికం కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ లో 8 సీట్లు ఖాళీగా ఉన్నాయని స్పెషలాఫీసర్ భాను తెలిపారు. ఆసక్తి కలిగిన మొదటి సంవత్సరం డ్రాప్ అవుట్ విద్యార్థినిలు కళాశాల పని దినాలలో నేరుగా తనను సంప్రదించాలని చెప్పారు. నిబంధనల ప్రకారం అర్హులైనచో సీటు కేటాయిస్తానని తెలిపారు. తన పాఠశాలలో 6 వ తరగతి లో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసిన వారిలో ప్రాథమిక స్థాయిలో గుర్తించిన 40 మంది విద్యార్థినిల జాబితా కేంద్ర కార్యాలయం నుంచి వచ్చింది అన్నారు. వీరిలో 29 మంది అర్హులని సీట్లు కేటాయించి వచ్చునని ధ్రువీకరిస్తూ కేంద్ర కార్యాలయానికి నివేదిక పంపేమని ఆమె వివరించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## వనపర్తి గ్రామంలో ఉన్న శ్రీ రామ బాల్ బ్యాట్మెంటన్ క్లబ్ ఆధ్వర్యంలో బాలబాలికలకు శిక్షణ శిబిరం ప్రారంభం



అచ్యుతాపురం మే 3 మేజర్ న్యూస్ .. మండలంలో నునపర్తి గ్రామంలో గల శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో నుండి 45 రోజులు అచ్యుతాపురం బాల బాలికలకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించబడును. ఈ శిక్షణ శిబిరాన్ని రేపు ఉదయం 8 గంటలకు క్లబ్ చైర్మన్ ఆర్. వి. వి నరేష్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెదపూడి శంకర్రావు చేతుల మీదుగా ప్రారంభించడంకావున అచ్యుతాపురం మండల పరిసర ప్రాంతాల క్రీడాకారులందరూ ఈ యొక్క వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంప నరసింహనాయుడు తెలియజేశారు.

## విజ్ఞాన వేసవి శిబిరాల



అచ్యుతాపురం మే 3 మేజర్ న్యూస్.. అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం లో భాగంగావిజ్ఞాన వేసవి శిబిరాలకు హాజరైన పిల్లలకు రిసోర్స్ పర్సన్ గా ఆర్ సింహాద్రి నాయుడు డిఎస్సి స్టూడెంట్స్ వచ్చి చిన్నపిల్లలచే పాఠాలను చదివించారు ఆయన మాట్లాడుతూ విద్యాలయాలు వేసవి సెలవులు ఇచ్చుట వలన ఈ చిన్నారులు పుర వీధుల్లో తిరగకుండా ఇటువంటి గ్రంథాలయాల్లో ఇలాంటి చిన్నారులకు ఉచిత విద్యా శిక్షణఇచ్చుట ఈ చిన్నారులకు చదువుపై ఆసక్తి పొందుతారు అని వివరించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన పిల్లలకు స్థానిక లైబ్రేరియన్ అధికారి డి. కోటేశ్వరరావు పిల్లలకు బిస్కెట్లు పంచి పెట్టడం జరిగింది

## అక్రమ సంబంధం పెట్టుకుని ప్రియుడు సహాయముతో కట్టుకున్న భర్తను కడ తీర్చిన ఇల్లాలు





అచ్యుతాపురం మే 3 మేజర్ న్యూస్ .. ఎలమంచిలి... వివాహేతర అక్రమ సంబంధం పెట్టుకుని ప్రియుడు సహాయంతో కట్టుకున్న భర్తనే కడ తెరచింది ఒక ఇల్లాలు .వివరాల్లోకెళ్తే కాకినాడ నుండి కత్తిపూడి వెళ్లే నేషనల్ హైవే మార్గం చేబ్రోలు వద్ద మార్చి మూడో తేదీన గుర్తు తెలియని మృతదేహం పడి ఉంది స్థానికులు మృతదేహం చూసి పోలీసులకు సమాచారం అందించారు. గొల్లప్రోలు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో మృతుడు అనకాపల్లి జిల్లా ఎలమంచిలి మండలం ధర్మవరం ప్రాంతానికి చెందిన తంగెళ్ళ లోవరాజు గా గుర్తించారు. పోలీసులు లోతుగా విచారణ చేపట్టడంతో అసలు విషయం బయటపడింది. మృతుడు తంగెళ్ల లోవరాజు భార్య తంగేళ్ల శ్యామల, మండే మోహన్ కుమార్ తో అక్రమ సంబంధం పెట్టుకుని.. అక్రమ సంబంధానికి అడ్డువస్తున్న తంగెళ్ల లోవరాజును హత మార్చారు. తంగెళ్ల శ్యామల, మండే మోహన్ కుమార్, బల్ల గంగాధర్ ముగ్గురు వ్యక్తులు ఇంట్లో నిద్రిస్తున్న తంగెళ్ల లోవరాజును సర్జికల్ బ్లేడుతో శరీరంపై కోసి దారుణంగా హత మార్చారు. ఎవరికీ తెలియకుండా తంగెళ్ళ లోవరాజు మృతదేహాన్ని కారులో ఎక్కించుకొని చేబ్రోలు హైవే పై పడవేశారు. పోలీసులు విచారించి తంగెళ్ళ శ్యామల ను మండే మోహన్ కుమార్ ను బల్ల గంగాధర్ ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఈ మర్డర్ కి సంబంధించిన వివరాల తెలియజేయడానికి కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ గొల్లప్రోలు పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మర్డర్ జరిగిన విషయాలను మీడియాకు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ దేవరాజ్ మానిష్ పటేల్ , పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు, ఎస్సైలు రామకృష్ణ మణికుమార్, జానీ భాష తదితరులు పాల్గొన్నారు...

# మాతృత్వ మరణాలకు కారణమయ్యే ప్రైవేటు ఆసుపత్రులపై కేసులు నమోదు

## జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



అనకాపల్లి ప్రతినిధి, మే 3, మేజర్ న్యూస్: నిర్లక్ష్యంగా, బాధ్యత లేకుండా వ్యవహరించి మాతృత్వ మరణాలకు కారణమవుతున్న ప్రైవేటు ఆసుపత్రులపై కేసులు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలో జరిగిన మాతృత్వ, శిశు మరణాలపై జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లాలో గత త్రైమాసికంలో సంబవించిన నాలుగు మాతృత్వ మరణాలకు, 29 శిశు మరణాలకు గల కారణాలను కేసులు వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ విజయకృష్ణ న్ మాట్లాడుతూ సరైన వైద్యం అందించకుండా, ముందుగా రిఫర్ చేయకుండా ఆఖరి క్షణంలో కె.జి.హెచ్, ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ మరణాలకు కారణమవుచున్న ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవలసినదిగా వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గత మూడు నెలలలో సంభవించిన మరణాలకు సంబంధించిన కేసులలో అనుమతులు, అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా వైద్యం చేసి మాతృత్వ మరణానికి కారణమైన విశాఖపట్నం ఎంవిపి కాలనీలో గల శ్రీ సూర్య ఆసుపత్రి మరియు పిల్లలు కొరకు వచ్చిన వారికి చివరి వరకు వైద్యం చేసి అత్యవసరసమయంలో వైద్యం అందించకుండా బాధ్యతారాహిత్యంగా కె.జి.హెచ్.కు రిఫర్ చేసిన విశా ఖపట్నం లోగల ఆరాధ్య సంతాన సాఫల్య కేంద్రం పై పోలీసు కేసులు నమోదు చేయవలసినదిగా జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. అత్యాధునిక వైద్య సేవలు కలిగి ఉండికూడా కె.జి.హెచ్.కు రిఫర్ చేసిన ఆసుపత్రుల కేసులపై నివేదిక అందజేయాలని తెలిపారు. సంఘటనలు జరిగి నెలలు కావస్తున్నప్పటికి సంబంధిత ఆసుపత్రులపై చర్యలు తీసుకొనుటకు నివేదికలు తయారీలో నిర్లక్ష్యం వహించడం అసంతృప్తి వ్యక్తం చేసారు. మాతృత్వ మరణాలు సంభవించకుండా పర్యవేక్షణ ఉండాలని గ్రామాలలో ఆశ వర్కర్లు బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే వెంటనే వారిపై చర్యలుతీసుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. వైద్యులు సేవాదృక్పదంతో ప్రజలకు సేవలందించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. శాంతిప్రభ, డి.సి.హెచ్.ఎస్. ఎస్. శ్రీనివాసరావు, డిఐఒ కె. చంద్రశేఖర్, మెడికల్ అధికారులు, శ్రీ సూర్య ఆసుపత్రి, మెడికవర్ఆరాధ్య సంతాన సాఫల్య కేంద్రం, గీతం ఆసుపత్రి ప్రతినిధులు, ఎ.ఎన్.ఎం.లు, ఆశ వర్కర్లు హాజరయ్యారు

# డీసీఎంఎస్ చైర్మన్ గా నియమితులైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ కి సత్కారం



బుచ్చయ్యపేట, మే 3, మేజర్ న్యూస్ :- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ ని నూతనంగా విశాఖ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు సిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, పృధ్వీ, ప్రదీప్, టీడీపీ బుచ్చయ్యపేట మండలం యాదవ సంఘం అధ్యక్షుడు సింగంపల్లి రమేష్ మర్యాదపూర్వకంగా కోట్ని బాలాజీ ని కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసి సాలువతో సత్కరించి చిత్రపటాన్ని బహుకరించారు. 2013లో తెలుగు నాడు విద్యార్థి సంఘం (టీఎన్ఎస్ఎఫ్) కోట్ని బాలాజీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షునిగా వ్యవహరించారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. పార్టీకి బాలాజీ అందించిన సేవలకుగాను ప్రభుత్వం డీసీఎంఎస్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## మే 20న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి.

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి పిలుపు




పరవాడ' మే 3' మేజర్ న్యూస్: లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె బుక్ లైట్ శనివారం పరవాడలో సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు నిర్మించాలని బ్రిటిష్ కాలం నుంచి కార్మిక పోరాటాల ఫలితిమే కార్మిక చట్టాలు అని గని శెట్టి అన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక , రైతు సంఘాలు మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ చట్టాలు అమలు జరిగితే ఇప్పుడున్న కార్మిక హక్కులు ఉండవని ప్రైవేటీకరణ, కాంట్రాక్టు పద్ధతిలో అతి తక్కువ జీతాలతో పని చేయడం పని భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు గురవుతారని ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మికులందరిలో ప్రచారం నిర్వహించి ఈ సమ్మెను విజయవంతం చేయాలని సమ్మె బుక్ లైట్ విడుదల చేయడం జరిగింది. కార్మిక వర్గం పెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని గని శెట్టి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే రమణ, రాజు, అప్పలరాజు, జి చిట్టిబాబు, జే పెంటారావు, ఎస్ అప్పలనాయుడు, ఎం కొండబాబు, వి అప్పలనాయుడు, పి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

## - ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు



ఆరిలోవ, మే 3, మేజర్ న్యూస్ జీవిఎంసీ, 12 వ వార్డు లో గల తోటగరువు ఎర్ని దుర్గమాంబ ఆలయం వద్ద గల కళ్యాణ మండపంలో జీవో నెంబర్ 296, 388 పట్టాల రిజిస్ట్రేషన్ కొరకు, సవరణలు అదేవిధంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 30 లపై విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సమక్షంలో రెవెన్యూ అధికారులు సమావేశం నిర్వహించి లబ్ధిదారులతో ప్రత్యక్షంగా సమస్యలను తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 9, 10, 11, 12, 13 వార్డులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మతల్లి జాతర గోడపత్రిక ఆవిష్కరణ




పరవాడ , మే 3, మేజర్ న్యూస్:మండలంలో గల ముత్యాలమ్మపాలెం పంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత ముత్యాల మ్మతల్లి అమ్మవారి జాతరను ఈ నెల 20 తేదీ మంగళవారం మనం గా నిర్వహిస్తున్నామని ముత్యాల మ్మపాలెం సర్పంచ్ ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు , మరియుఆలయ కమిటీ సభ్యులు ఒక పర్యటనలో తెలిపారు. ఈ మేరకు జాతరకు సంబంధించి ముద్రించిన గోడపత్రికను శనివారం పరవాడ జనసేన పార్టీ కార్యాలయంలో పరవాడ జనసేన పార్టీ ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్ ఆవిష్కరించారు. జాతరలో పలుసాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహిసు న్నామని, స్థానిక పెద్దలు, నాయ కులు, యువకులు, ప్రజలు ముత్యా లమ్మ జాతర మహోత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రావా డ సర్పంచ్ మోటూరి సన్యాసి నాయుడు, టిడిపి మండల అధ్య క్షుడు, వియ్యపు చిన్నా , జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ కాసులు, పూజారి చింతకా యల ముత్యాలు, దాసుడు సూరాడ దినేష్, కులపెద్ద మైలపల్లి మహేష్ దిబ్బపాలెం పూజారి చింతకాయలు గుడ్డి మసేను , దిబ్బపాలెం దాసుడు అర్జిల్లి సోములు,జాలారిపేట పిల్ల గోడు ఒలిశెట్టి సింహాచలం, ముత్యా లమ్మపాలెం ఎంపిటిసి అర్జిల్లి దేవిరవి, మండలం కోఆప్షన్ సభ్యు లు మైలపల్లి అప్పన్న, మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, వైస్ ప్రెసిడెంట్ సూరాడ పెంటయ్య, మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, స్థానిక పెద్ద లు, చింతకాయలు సోములు, ఒలి శెట్టి అప్పలరాజు, చింతకాయల రాము ,తదితర స్థానిక నాయకులు, పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వేసవిజ్ఞాన శిబిరం



ఆనందపురం మే3మేజర్ న్యూస్ ఆనందపురం శాఖ గ్రంథాలయంలో ఆరో రోజు శనివారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని గ్రంథాల అధికారి బి వి ఎస్ అప్పారావు నిర్వహించారు. ముందుగా పిల్లలకు కథలు చెప్పడం, మొదలగు అంశాల గురించి చర్చించడం, పిల్లల కేరింతల మధ్య ఉత్సాహంగా నిర్వహించారు. సీనియర్ పాలికలు ఈ అప్పలరాజు పిల్లలకు కథలు ఆలపించారు, అనంతరం రిసోర్స్ పర్సన్ ఐ శంకర్ రాజు ఇంగ్లీష్ గ్రామర్ పదాలను పిల్లలకు ఏ విధంగా పలకాలి అనే విషయాన్ని క్లుప్తంగా వివరించారు.

## అరకులోయలో కుండపోత వర్షం



అరకులోయ, మే 3, మేజర్ న్యూస్: ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో శనివారం కుండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది.పట్టపగలు ఈ ప్రాంతాన్ని మబ్బులు కమ్మేయడంతో చీకటిని తలపించాయి. అర్ధగంటసేపు ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురిసిన కుండపోత వర్షంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయం కాగా,రహదారుల పై నుంచి వరద నీరు ప్రవహించి వాహనాల రాకపోకలకు కొద్దిసేపు ఇబ్బంది కలిగించింది. మండుటెండల మధ్య ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజానీకం కుండపోత వర్షంతో ఉపశమనం పొందారు.

# జాబు రావాలంటే బాబే రావాలి




విశాఖపట్నం మే 3, మేజర్ న్యూస్:గతంలో 50,000 మెగాడీఎస్సీ ఇచ్చిన చరిత్ర కూడా చంద్రబాబుదే 16,347 డిఎస్సి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చినందుకు, డీఎస్సీ హీరోలుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు ,లోకేష్ కు కిరీటం తయారు చేయించారు. త్వరలోనే విజయవాడ వెళ్లి బహుకరించబోతున్న ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత కుమార్. 30 రోజులు పరీక్షలను కుదించి, రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు ఆఫ్లైన్లో పరీక్షను పెట్టాలి, ఉమ్మడి రాష్ట్రంలో పెట్టిన విధంగా పెట్టగలిగితే, అప్పుడు సమయం కోరిన అభ్యర్థులకు,చదువుకోడానికి మరొక 30 రోజులు సమయం మిగులుతుందని అన్నారు. గత జగన్ ప్రభుత్వం వల్ల వయోపరిమితి నష్టపోయిన అభ్యర్థులకు, 47 సంవత్సరాలకు వయసు పెంచాలని అన్నారు.2023లో టీటీడీ వారు ఏ డబ్ల్యు, ఏఈ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి ,దరఖాస్తులు స్వీకరించి, ఇంతవరకు పరీక్షలు పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేసే,ఏఈఈ, ఏఈ, ఇంజనీరింగ్ ఉద్యోగాలు, 90 శాతం గా ఉన్న డైరెక్ట్ రిక్రూట్మెంట్ ను 30 శాతం కు తగ్గిస్తున్నారు. అది వెంటనే ఆపి 10% మాత్రమే ప్రమోషన్లు గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.

## కొమ్మంగి గ్రామంలో " సెల్" సేవలు శూన్యం.



చింతపల్లి మే 3 మేజర్ న్యూస్:-

మండలం లోని కొమ్మంగి గ్రామంలో సెల్ టవర్ ఉన్నప్పటికీ సెల్ సిగ్నల్స్ (సేవలు) మాత్రం రావటం లేదని గ్రామస్తులు తెలిపారు చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయితీ కేంద్రం లో గత 3 సంవత్సరాల క్రితం గ్రామస్తులు సౌకర్యార్థం బిఎస్ఎన్ఎల్ టవర్ ను అధికారులు ఏర్పాటు చేశారనీ తెలిపారు..టవర్ ఏర్పాటుతో ఆనందవ్యక్తం చేసిన గ్రామస్తులకు అప్పటినుండి నిరాశే మిగిలిందనీ వారు అంటున్నారు. బిఎస్ఎన్ఎల్ టవర్ ని ఏర్పాటు చేసిన అధికారులు సెల్ సిగ్నల్స్ మాత్రం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో, పలు ఇబ్బందు లకు గురవుతున్నామని గ్రామస్తులు తెలిపారు . బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో లేకపోవడంతో గ్రామ పంచాయితీ కేంద్రం ద్వారా ప్రజలకు అందాల్సిన పలు రకాల సేవలను లబ్ధిదారులు పొందలేక పోతున్నారని వారు అన్నారు . గ్రామంలో సెల్ టవర్ ఉన్నప్పటికీ, సచివాలయం లో ఎటువంటి పనులు పూర్తి కావడం లేదని, దీంతో పనులు పూర్తి కాక పలు ఇబ్బందులకు గురవుతున్నామని వారు తెలిపారు. ఈ క్రమంలోపంచాయితీ కేంద్రము నకు సుమారు 3 కిలో మీటర్ల దూరంలో ఉన్న ముళ్లుమెట్ట గ్రామానికి వెళ్లి పంచాయితీ కార్యాలయం పనులు చేయించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు.. కొమ్మంగి గ్రామంలో ఏర్పడిన సెల్ సమస్యపై బిఎస్ఎన్ఎల్ అధికారులకు పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ,అదే క్రమంలో పత్రికలలో పలు వార్తలు ప్రచురితమైనప్పటకీ బిఎస్ఎన్ఎల్ అధికారులు మాత్రం స్పందించిన దాఖలాలు లేవనీ వారు అంటున్నారు., ఈ మేరకు గ్రామంలో సెల్ టవర్ ఉన్నప్పటికీ సిగ్నల్స్ మాత్రం లేకపోవడంతో టవర్ ఉపయోగం తమ గ్రామానికి లేకుండా పోయిందని గ్రామస్తుడు చల్లంగి సురేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, కొమ్మంగి గ్రామానికి బిఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటు లోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# కార్మికులు భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి.




**పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి.**

పలాస,మే 03, మేజర్ న్యూస్.కార్మికులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బీమా సౌక ర్యాన్ని సద్వినియోగం చేసుకో వాలని పలాస జూనియర్ సివి ల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి యు.మాధురి కోరారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వారోత్సవాలలో భాగంగారాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మండల న్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఎంపీడీవో వసంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాట్లాడుతూ మే ఒకటో తారీఖున కార్మిక దినోత్సవం జరుపుకోవడానికి గల చరిత్రను వివరిస్తూ అధిక సమయాన్ని వాడుతూ తక్కువ వేతనాలు ఇచ్చే సందర్భంలో,అసంఘటిత రంగ కార్మికులు ఉన్నటువంటి వారు కూడా తాము పనిచేసే చోట 110 రూపాయలు చెల్లించి ఒక కార్డు తీసుకున్న ఎడల వారికి ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలియజేశారు.అంతేకాకుండా జాతీయస్థాయిలో ఉచిత న్యాయ సేవలు కొరకై 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని జడ్జ్ మాధురి కోరారు.ఈ కార్యక్రమంలో వారియర్స్ వైస్ ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.కె.ఆర్ పట్నాయక్,జాయింట్ సెక్రెటరీ జి ఎం ఎస్ అనిల్ రాజు,లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ కోత రజిని కుమార్,శ్రీనివాసరావు,పారా లీగల్ వాలంటీర్ సునీల్, ఎస్ ఐ మూర్తి, గ్రామ సచివాలయ సిబ్బంది,మహిళా పోలీసులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రిప్పర్, ఆర్టసీ బస్సు ఢీ...

కోటబొమ్మాళి, మే 3, మేజర్ న్యూస్ మండలంలోని తర్లిపేట సమీపంలో జాతీయ రహదారిపై శనివారం ట్రిప్పర్, ఆర్టసీ బస్సు ఢీకొన్నాయి. వివరాల్లోకి వెళితే పలాస నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు, ట్రిప్పర్ ఢీకొనడంతో బస్సు ముందు భాగం దెబ్బతింది. ఆ సమయంలో బస్సులో 30 మందికి పైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. హఠాత్తుగా జరిగిన ఘటనపై వారంతా భయాందోళనలు చెందారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న జాతీయ రహదారి పోలీస్ సిబ్బంది చేరుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

# బుచ్చయ్యపేట లో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన



బుచ్చియ్యపేట, మే 3, మేజర్ న్యూస్:- జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ శనివారం మండలంలోని ఎల్బీ పురం, బంగారు మెట్ట గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఎల్బీపురం చెరువులో ఎన్ఆర్ఈజిఎస్ పనులు చేపడుతున్న శ్రామికులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు.రోజువారి వేతనం రూ.300 కంటే తక్కువ రావడం, లోతు తక్కువ తవ్వకంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శ్రీను అనే రైతు పొలంలో ఏర్పాటు చేసిన నీటి గుంతను పరిశీలించారు. అక్కడ మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. నీటి గుంతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నీటి నిల్వకు అవసరమైన పనులు చేపట్టాలని ఏపీవోని ఆదేశించారు. అనంతరం బంగారుమెట్టలో నిర్మించిన నీటి తొట్టెను ప్రారంభించారు. కలెక్టరే స్వయంగా ఆవులకు నీళ్లు తాగించారు. నీటి తొట్టెను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రూ.68 లక్షలతో నిర్మిస్తున్న జల్జీవన్ మిషన్ ట్యాంకు పరిశీలించారు. ఇంటింటికి త్రాగునీరు అందేలా పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కచ్చితంగా ప్రతిరోజు క్లోరినేషన్ చేయించాలని కార్యదర్శిని ఆదేశించారు.పంచాయతీ నుండి స్థలం సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్మించాలని,చెత్త సేకరణకు అవసరమైన వాహనాన్ని కొనుగోలు చేయాలని జడ్పీ సీఈవో రాజ్ కుమార్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలపై కలెక్టర్కు వినతి పత్రాలు సమర్పించారు. డ్వామా పీడీ పూర్ణిమా దేవి, ఏపీడి శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రామస్వామి, మండల ప్రత్యేక అధికారి గోపాలకృష్ణ, ఎండిఓ విజయలక్ష్మి, తహసిల్దార్ లక్ష్మి, ఏపీవో వరహాలబాబు, మాజీ సర్పంచ్ తమరాన దాసు, సర్పంచులు మొల్లి శ్రీను, మేరుగు కుమారి, ఎంపీటీసీ యల్లపు జగ్గయ్యమ్మ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, మాజీ ఎంపీటీసీ దొండా శ్రీను, టిడిపి నేత సాయం శేషు, మండలం బిజెపి లీడర్ దొండా నానాజీ, టిడిపి లీడర్ వేపాడ మధు, తదితరులు పాల్గొన్నారు.

# పలాస పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలి

## కాలువలపై ఆక్రమణలు తగదు
## మునిసిపల్ కమిషనర్ ఎన్.రామారావు

పలాస,మే 03, మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ ప్రజలు పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు స్పష్టం చేశారు.మున్సిపాలిటీ పరిధిలో కాలువపై ఎవరైనా ఆక్రమణలు చేపడితే చర్యలు తప్పవని కమిషనర్ రామారావు హెచ్చరించారు.పురపాలక సంఘం లో రోజువారి శానిటేషన్ పర్యటన విధులలో భాగంగా శనివారం మొగిలిపాడు,కెటీ రోడ్డు, పలాస ఇందిరా చౌక్,కాశీబుగ్గ బస్టాండ్ ఏరియా, మూడు రోడ్ల జంక్షన్, అన్నా క్యాంటీన్ ఏరియా, నర్సిపురం ప్రాంతాలలో పర్యటించి శానిటేషన్ ను తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో భాగంగా నర్సిపురం కాలనీలో కాలువలపై ఆక్రమణలు చేసి శానిటేషన్ విధులకు ఆటంకం కలిగించుచున్న వాటిని గుర్తించి, అటువంటి ఆక్రమణలను తొలగించారు.ఈ సందర్భంగా కమిషనర్ రామారావు మాట్లాడుతూ కాలువలపై ఎవరైనా



ఆక్రమణలు చేసినట్లయితే వారిపై తగు చర్యలు తీసుకొని వాటిని నిర్దాక్షిణ్యంగా తొలగించడం జరుగుతుందని తెలియజేశారు.సదరు కాలువలపై ఆక్రమణల వలన శానిటేషన్ విధులకు ఆటంకం కలుగుచున్నదని దీనిని ప్రజలందరూ కూడా గమనించి పురపాలక సంఘానికి సహకరించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉదయ్, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్థాగత ఎన్నికలకు సిద్ధం కావాలి.



పలాస,మే 03,మేజర్ న్యూస్.

రానున్న సంస్థాగత ఎన్నికలకు నాయకులు,కార్యకర్తలు సిద్ధం కావాలని పలాస నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చౌదరి బాబి, పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్నచౌదరి, ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు కోరారు.పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టిడిపి గ్రామస్దాయి,నియోజకవర్గ స్దాయి నాయకులు, కార్యకర్తలతో వారు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలన్నారు.గ్రామస్దాయిలో టిడిపి బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కషి చేయాలన్నారు.మహిళలకు,యువతకు ప్రత్యేక స్థానం కల్పించాలన్నారు.గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించే దిశగా నాయకులు,కార్యకర్తలు అడుగులు వేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల.విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు,ఎం.నరేంద్రకుమార్,కుత్తుమ లక్ష్మణకమార్, మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్ త్యాడి,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాళభద్ర ఫ్లైఓవర్ వంతెన
## నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.



పలాస,మే 03,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి తాళభద్ర రైల్వే ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది.శతశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ నిర్మాణం జరగనున్నది.తాళభద్ర ఎల్ సి గేటు వద్ద ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం శత శాతం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరిష శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా ఈ ప్రతిపాదన ఉండగా 2017-18 సంవత్సరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులుతో ఎల్.సి గేటు వద్ద ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి కేంద్రం అంగీకారం తెలిపినప్పటికీ అప్పటి ప్రభుత్వంలో ఆర్థిక సమస్యలు నేపథ్యంలో వంతెన పనులు ముందుకు సాగలేదని,అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం దీనిపై ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తాళభద్ర ఎల్.సి గేటు సమస్య అలా మిగిలిపోయిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత దీనిపై కదలిక తీసుకువచ్చామని,కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దష్టిలో పెట్టడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి మరో మారు ప్రతిపాధనలు చేపట్టే విదంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.దీనితో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవతో వంద శాతం రైల్వే నిధులుతో తాళభద్ర గేటు వద్ద ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి ఉత్తర్వులు అందాయని తెలిపారు. దీనితో దశాబ్దాలు నాటి ఫ్లైఓవర్ వంతెన సమస్య పరిష్కారం అయిందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేసే నాయకత్వం,అభివద్ధి చేయాలనే సంకల్పం ఉంటే ఏ పని తలపెట్టిన సాధ్యమవుతుందని రుజువుచేశాయని ఎమ్మెల్యే శిరీష తెలిపారు.వంతెన మంజూరుకు కృషి చేసిన ప్రధాని మోడీ,రైల్వే మంత్రి,జిల్లా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృతజ్ఞతలు తెలిపారు.

## పది నెలల కాలంలో 117 కోట్లుతో అభివృద్ధి.

నర్సీపట్నం , మే 3, మేజర్ న్యూస్ : నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన ప్రత్యేక కృషితో రోడ్లు భవనాల శాఖ నాబార్డ్ గ్రాంట్ నిధుల కింద రూ.5.30 కోట్ల విలువైన ఆరు రోడ్ల పనులకు అనుమతి మంజూరయింది. నాతవరం నుంచి తూర్పుగోదావరి జిల్లాకు వెళ్లే మార్గంలో గుమ్మిడిగొండ గ్రామం మీదుగా 4.5 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి చేయడం, కోటఉరట్ల మండలం కైలాసపట్నం నుండి మాకవరపాలెం మండలం గిడుతూరు వరకు 9.6 కిలోమీటర్ల రోడ్డును మరమ్మతు చేయడం, గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామం నుండి పాకలపాడు మీదుగా పుత్తడి గైరంపేట వరకు 5.1 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి, ఎ.ఎల్.పురం నుండి కొంగ సింగి వరకు 3.1 కిలోమీటర్ల రోడ్డు పనులు నర్సీపట్నం మండలం బయ్యపురెడ్డిపాలెం నుండి ఎరకన్నపాలెం వరకు 6.6




కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి చేయడం, వేములపూడి నుండి అమలాపురం, కన్నంపేట మీదుగా వెలగలపూడి వరకు 6 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు చేసే పనులు మంజూరయ్యాయి. ఈ రోడ్ల అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. గ్రామీణ ప్రాంతాలకు మంచి సంబంధాలు ఏర్పడతాయి.గత రెండు రోజుల క్రితం స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో రూ.6.55 కోట్లతో 9 రోడ్డు పనులకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త 6 పనులతో కలిపి, ఆయన నిరంతర కృషితో ఇప్పటివరకు నర్సీపట్నం నియోజకవర్గానికి 10 నెలల కాలం లో రూ.117 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకురావడంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విజయవంతం అయ్యారనే చెప్పాలి.

## మలేరియా పట్ల జాగ్రత్తగా ఉండాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 3 మేజర్ న్యూస్:** గిరిజన గ్రామాల్లో మలేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు వైద్యాధికారులు,వైద్య సిబ్బందికి సూచించారు. తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,గుమ్మలో స్ప్రేయింగ్ ను జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు తో కలిసి శనివారం తనిఖీ చేశారు.పిహెచ్సీలో వైద్య సేవలపై ఆరా తీసి అనంతరం సిబ్బందితో సమీక్ష జరిపారు.దోమల నివారణకు చేపడుతున్న ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ గ్రామాల్లో పూర్తి స్థాయిలో జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.స్ప్రేయింగ్ జరగబోయే గ్రామాలను సబ్ యూనిట్ అధికారులు ముందస్తుగా తెలియజేసి కచ్చితంగా నిర్వహించాలని, ఐఆర్ఎస్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటూ రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.వైద్య సేవలపై రోగుల అభిప్రాయాలను వారిచే స్వీకరించాలన్నారు. అనంతరం డిఎంహెచ్వో గుమ్మలో ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని తనిఖీ చేసారు.ఇంటింటికి దోమల మందు పిచికారీ చేస్తున్న తీరును గమనించి కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.స్ప్రే చేసిన ఇళ్లకు మార్కింగ్(ఎండార్స్మెంట్) పక్కాగా ఉండాలన్నారు. ఐఆర్ఎస్ కు వినియోగమవుతున్న ఏసిఎం5% మోతాదుపై సబ్ యూనిట్ అధికారులను ఆరా తీశారు.స్ప్రే చేస్తున్న సిబ్బంది మాస్క్,కళ్లజోళ్ళు,చేతి తొడుగులు తప్పక ధరించాలన్నారు. ఐఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ భాస్కరరావు గుమ్మలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.మందుల లభ్యత పరిశీలించి ప్రతీ రోజూ హెల్త్ వెల్నెస్ కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు,పిహెచ్సీ వైద్యాధికారులు డా ఎం. బుద్దేశ్వరరావు,డా పి.అభిలాష్,సిహెచ్ఓ పద్మ, సబ్ యూనిట్ అధికారి మోహనరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



మెలియాపుట్టి... మే 3. మేజర్ న్యూస్....

మెలియాపుట్టి మండలం సుందరాడ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు తీర్థప్రసాదాలు పండితులు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కలమటకు దుస్సాలతో సత్కరించారు. ఆయనతోపాటు ఆయన అభిమానులు ఉన్నారు.